RNI NO: TEL/TEL/2009/28544

సంపుటి : 18
సంచిక : 177
Vol : 18
Issue : 177

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, గురువారం 10 సెప్టెంబర్ 2026
Warangal, Thursday 10 September 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

www.epaper.
peoplesdairynews.com
www.peoplesdairynews.com

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్

మూడవ రోజు అసెంబ్లీలో తీవ్ర గందరగోళం



2లో

## ప్రశ్నించినందుకే మాపై కక్షసాధింపు..

- గవర్నర్‌కు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు
- సస్పెన్షన్ అనంతరం గవర్నర్‌ను కలిసిన గులాబీదళం
- న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం... కేటీఆర్



2లో

## సంక్షోభంలో సాగు

- అన్నదాతలో తీవ్ర ఆందోళన
- కనికరించని వరుణుడు..
- సెప్టెంబర్‌పైనా సన్నగిల్లుతున్న ఆశలు
- 376 మండలాల్లో లోటు వర్షపాతం..
- నిండా మునిగిన రైతులు



పీపుల్స్‌డైరీ- హైదరాబాద్ : తెలంగాణలో వర్షాకాల సీజన్ కీలక దశకు చేరుకున్న సమయంలో వర్షాభావ పరిస్థితులు అన్నదాతలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికే ఆశించిన స్థాయిలో పంటల సాగు జరగకపోగా.. ప్రస్తుతం పంటల ఎదుగుదలకు అత్యవసరమైన వర్షాలు లేకపోవడం సమస్యగా మారింది. రాష్ట్రంలో ఈ వర్షాకాల సీజన్‌లో ఇప్పటివరకు సాధారణ వర్షపాతంతో పోలిస్తే 22.5 శాతం లోటు నమోదైంది. ముఖ్యంగా 20 జిల్లాల్లోని 376 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు రైతాంగంపై ప్రభావం చూపుతున్నాయి. నాలుగు నెలల వర్షాకాల సీజన్‌లో జూన్‌లో 11.74 శాతం, జూలైలో 1.36 శాతం,

(మిగతా 2లో...)

## ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్

- 110 కిలోమీటర్ల మల్టీట్రాకింగ్
- తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం
- దక్షిణాదిలో 5 ప్రాజెక్టులకు రూ.10,021 కోట్లు కేటాయింపు



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో దేశవ్యాప్తంగా 8 మల్టీట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. మొత్తం రూ.20,804 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టులను 2029-30 నాటికి పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇందులో భాగంగానే తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల విస్తరణకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో తెలంగాణకు సంబంధించిన ఘట్‌కేసర్-కాజీపేట మధ్య 110 కిలోమీటర్ల నాలుగో రైల్వే లైన్ నిర్మాణం అత్యంత కీలకమైన ప్రాజెక్టుగా నిలిచింది. ఈ పనులకు రూ.2,419 కోట్ల అంచనా వ్యయం కేటాయించనున్నారు.

ప్రస్తుతం హైదరాబాద్-వరంగల్ మార్గంలో ఉన్న రద్దీని తగ్గించడంతో పాటు రైళ్ల రాకపోకల సామర్థ్యాన్ని పెంచడంలో ఈ అదనపు లైన్ కీలకంగా మారనుంది. ఘట్‌కేసర్ నుంచి కాజీపేట వరకు 110 కిలోమీటర్ల మేర నాలుగో రైల్వే లైన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గం హైదరాబాద్, యాదాద్రి భువనగిరి, వరంగల్, కాజీపేట ప్రాంతాల రైలు అనుసంధానానికి కీలకంగా ఉంది.

(మిగతా 2లో...)

## 'కోల్'మాల్?



2లో

### సింగరేణిలో భారీ అక్రమ వ్యవహారం?

- వరుస కథనాలపై సింగరేణి స్పందన కరువు
- ఆర్టీవో అధికారి వివరణతో సంస్థపై అనుమానాలు..!
- ఇసుకకు 44 టన్నులే.. సింగరేణి బొగ్గుకు 32 టన్నులకు పైగా ఎలా?
- 14 టైర్ల టిప్పర్‌పై 'పీపుల్స్ డైరీ' కథనంతో కీలక ప్రశ్నలు?
- "అది సింగరేణి తప్పిదమే" అన్న రీతిలో ఆర్టీఓ అధికారి వివరణ...

## చాపకిందనీరులా..





- పేదల బియ్యం గ(పె)ద్దల పాలు....
- ప్రజాప్రతినిధి ముసుగులో అడ్డదారి..!
- కీలకంగా దళారుల వ్యవస్థ...
- రూ.15కు కొనుగోలు.. రూ.30కి మిల్లులకు తరలింపు..!
- కోట్లు కొల్లగొడుతున్న అక్రమార్కులు?
- గణపురం మండలంలో చర్చనీయాంశం

అది బియ్యం కాదు... పేదవాడి బతుకు ముద్ద... అది గింజ కాదు... ఆకలితో ఉన్న కుటుంబం ఆశ! ఆ ఆశను దోచుకునే చేతులకు అధికారం కవచం కాకూడదు... ప్రజాసేవ పేరుతో పేదల కడుపుపై వ్యాపారం సాగకూడదు! ఒక్క గింజ కూడా పక్కదారి పట్టకుండా చట్టం తన దారి నడవాలి... నిజం వెలుగులోకి రావాలి... తప్పు చేసినవాడు ఎవడైనా చట్టం ముందు నిలవాలి... పేదల పొట్ట నింపాల్సిన బియ్యం... పెద్దల గోదాముల్లో ఎందుకు చేరుతోంది? రేషన్ సంచుల్లో రావాల్సిన ముద్ద... దళారుల చేతుల్లోకి ఎందుకు జారుతోంది? యంత్రాంగం ఇప్పటికైనా నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది...





2వ పేజీలో..

## న్యాయానికి కాలదోషం!



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : ప్రస్తుతం మన దేశంలోని జిల్లా, కింది కోర్టుల్లోనే ప్రస్తుతం 5.18 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో 4.05 కోట్లకు పైగా క్రిమినల్ కేసులు కాగా.. 1.12 కోట్లకు పైగా సివిల్ కేసులు ఉన్నాయి. అంటే కేసులు పెద్ద సంఖ్యలోనే ఉన్నాయి. వీటిలో కొన్నింటికి త్వరగానే పరిష్కారం దొరుకుతోంది. మరికొన్ని మాత్రం ఏళ్ల తరబడి అలాగే నడుస్తున్నాయి.

కేసు మొదలైన తర్వాత వాయిదా పడటం. మళ్లీ మరో రోజు రావడం. ఆ రోజు కోర్టుకు వెళ్లడం. ఇలా రోజులు, నెలలు, ఏళ్లు గడిచిపోతుంటాయి. ఒకసారి వాయిదా పడితే సమస్య అక్కడితో ఆగదు. పని మానుకుని కోర్టుకు రావాలి. ప్రయాణ ఖర్చు పెట్టాలి. న్యాయవాది ఖర్చు భరించాలి. ఇలా ప్రతి తేదీ సామాన్యుడికి భారంగా మారుతుంది. ప్రస్తుతం దేశంలోని కింది కోర్టుల్లో 5 నుంచి 10 ఏళ్లుగా నడుస్తున్న కేసులు 83 లక్షలకు పైగా ఉన్నాయి. పదేళ్లు దాటిన కేసులు 47 లక్షలకు పైగా ఉన్నాయి. అంటే పాత కేసుల భారం కూడా కొండవీటి చాంతాడులా చాలా (మిగతా 2లో...)

- దేశంలోని కోర్టుల్లో కేసుల కొండ...
- తీర్పులు జీవితకాలం లేటు
- వాయిదాల వలలో న్యాయం
- కేసుల్లో చిక్కిన బతుకులు విలవిల
- దేశంలో 5.18 కోట్లకు పైగా కేసులు పెండింగ్
- తెలంగాణలో మూలుగుతున్న 2.36 లక్షల కేసులు

పీపుల్స్‌డైరీ
వరంగల్
గురువారం, 10 సెప్టెంబర్ 2026
సంపుటి : 18, సంచిక : 177


# 'కోల్'మాల్

- సింగరేణిలో భారీ అక్రమ వ్యవహారం?
- వరుస కథనాలపై సింగరేణి స్పందన కరువు
- ఆర్టీవో అధికారి వివరణతో సంస్థపై అనుమానాలు..!
- ఇసుకకు 44 టన్నులే.. సింగరేణి బొగ్గుకు 32 టన్నులకు పైగా ఎలా?
- 14 టైర్ల టిప్పర్‌పై 'పీపుల్స్ డైరీ' కథనంతో కీలక ప్రశ్నలు?
- "అది సింగరేణి తప్పిదమే" అన్న రీతిలో ఆర్టీఓ అధికారి వివరణ...

మణుగూరు సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) : ఒకే తరహా 14 టైర్ల టిప్పర్‌కు ఇసుక రవాణాలో ఒక నిబంధన, సింగరేణి బొగ్గు రవాణాలో మరో పరిస్థితి ఎందుకు కనిపిస్తోందన్న ప్రశ్నలు ఇప్పుడు అధికార వర్గాల్లో చర్చకు దారితీస్తున్నాయి.


టీజీఎండీసీ ఇసుక ర్యాంపుల్లో 14 టైర్ల టిప్పర్‌కు 44 టన్నులకు మించి ఇసుక లోడ్ చేయడం లేదని, అంతకు మించి ఒక్క కింటా కూడా అదనంగా ఇవ్వబోమని అక్కడి అధికారులు స్పష్టంగా చెబుతున్న విషయం 'పీపుల్స్‌డైరీ' దృష్టికి వచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడ్ ఇస్తే తమ ఉద్యోగాలకే ముప్పు ఏర్పడుతుందని టీజీఎండీసీ సిబ్బంది పేర్కొంటున్నట్లు సమాచారం.

అయితే ఇదే తరహా 14 టైర్ల టిప్పర్ సింగరేణి వ్యవస్థ నుంచి బొగ్గును 32 టన్నులకు పైగా తీసుకెళ్తున్న పరిస్థితిపై పీపుల్స్ డైరీ ఆరా తీసింది. ఈ అంశంపై ఆర్టీఓ అధికారిని వివరణ కోరగా, సింగరేణి పరిధిలోనే అధిక బరువుతో బొగ్గు లోడింగ్ జరుగుతున్నట్లయితే అది సింగరేణి వైపు నుంచి జరిగే తప్పిదంగా పరిగణించాల్సి ఉంటుందని అధికారి వివరించినట్లు తెలిసింది.

**ఒకే వాహనం.. బరువులో ఎందుకింత తేడా?**

ఇసుక ర్యాంపులో 14 టైర్ల టిప్పర్‌కు 44 టన్నుల వద్దే పరిమితి విధిస్తున్నప్పుడు, అదే తరహా వాహనం సింగరేణి నుంచి బొగ్గును 32 టన్నులకు పైగా తీసుకెళ్తున్న పరిస్థితి ఉంటే దీనిపై సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు





వ్యక్తమవుతున్నాయి.

అసలు బొగ్గు లోడింగ్ సమయంలో బరువును ఎవరు నిర్ణయిస్తున్నారు? వేబ్రిడ్జి వద్ద ఎంత బరువు నమోదవుతోంది? నిర్దేశిత పరిమితికి మించి లోడ్ ఉంటే వాహనాన్ని బయటకు ఎవరు అనుమతిస్తున్నారు? అధిక బరువు నమోదవుతున్నట్లు తేలితే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఇసుకలో నిబంధనలకు అంత ప్రాధాన్యం.. బొగ్గులో పరిస్థితి ఏంటి?**

టీజీఎండీసీ అధికారులు తమ ఉద్యోగాల భద్రతను సైతం పక్కన పెట్టకుండా 44 టన్నులకు మించి ఇసుక ఇవ్వడం లేదని చెబుతున్న నేపథ్యంలో, సింగరేణి బొగ్గు రవాణాలో 32 టన్నులకు పైగా బరువు ఎలా వస్తుందన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. అధిక బరువుకు వాహనాన్ని నడిపే వ్యక్తిని బాధ్యుడిని చేయడం కంటే, లోడింగ్ ప్రక్రియలో బరువును నిర్ణయించే వ్యవస్థ, వెయ్‌బ్రిడ్జి రికార్డులు, లోడింగ్‌కు అనుమతులు, సంబంధిత పర్యవేక్షణ వ్యవస్థపై అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**ఆర్టీఓ వివరణతో సింగరేణిపై ప్రశ్నలు**

అధిక బరువుతో బొగ్గు రవాణా జరుగుతున్నట్లయితే అది సింగరేణి వైపు తప్పిదమే అన్న రీతిలో ఆర్టీఓ అధికారి ఇచ్చిన వివరణతో ఇప్పుడు సింగరేణి యాజమాన్యం వైపు నుంచి స్పష్టత రావాల్సిన అవసరం ఏర్పడింది. ఇసుకకు 44 టన్నులే పరిమితి అయితే.. సింగరేణి బొగ్గు రవాణాలో 32 టన్నులకు పైగా ఎలా? లోడింగ్ దగ్గరే బరువును ఎందుకు నియంత్రించలేకపోతున్నారు? వెయ్‌బ్రిడ్జి రికార్డులు ఏం చెబుతున్నాయి? అధిక బరువుకు బాధ్యత వహించేది ఎవరు? అనేది తేలాల్సి ఉంది.

పీపుల్స్ డైరీ లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు, సింగరేణి యాజమాన్యం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

# సంక్షోభంలో సాగు...

(మొదటి పేజీ తరువాయి)

ఆగస్టులో 37.67 శాతం, సెప్టెంబరులో ఇప్పటివరకు ఏకంగా 77.76 శాతం వర్షపాతం లోటు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు సాధారణంగా 626.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 485.5 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. దీంతో 140.6 మిల్లీమీటర్ల లోటు ఏర్పడింది. జిల్లాల వారీగా పరిస్థితిని పరిశీలిస్తే హనుమకొండలో అత్యధికంగా 48.73 శాతం లోటు నమోదైంది. ఆ తర్వాత వరంగల్‌లో 47.58, జనగామలో 44.14, జోగులాంబ గద్వాలలో 42.44, భద్రాద్రి కొత్తగూడెంలో 37.93 శాతం లోటు ఉంది. ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ జిల్లాల్లోనూ వర్షాభావ పరిస్థితులు కొనసాగుతున్నాయి.

రాష్ట్రంలోని 621 మండలాల్లో 15 మండలాల్లో అత్యధిక లోటు, 361 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. 213 మండలాల్లో సాధారణ వర్షపాతం ఉండగా.. 32 మండలాల్లో అధిక వర్షపాతం నమోదైంది. వర్షాభావం ప్రభావం ప్రధానంగా వరి సాగుపై పడింది. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ పంటల సాధారణ విస్తీర్ణం 1,32,38,446 ఎకరాలు కాగా.. ఇప్పటివరకు 1,22,70,185 ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. అంటే 92.69 శాతం విస్తీర్ణంలో మాత్రమే సాగు పూర్తయింది. గత ఏడాది ఇదే సమయానికి 1,28,76,525 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి.

ప్రధాన పంట వరి పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. సాధారణంగా 65,95,645 ఎకరాల్లో వరి సాగు కావాల్సి ఉండగా.. ఇప్పటివరకు 53,88,969 ఎకరాల్లో మాత్రమే సాగైంది. అంటే 81.7 శాతం విస్తీర్ణానికే పరిమితమైంది. గత ఏడాది ఇదే సమయానికి 63,66,253 ఎకరాల్లో వరి సాగైంది. కీలక సాగు సమయం దాటిపోవడంతో ఇక వరి విస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం వరి పంట ఎదుగుతున్న దశలో ఉండటంతో వర్షాలు లేక పొలాల్లో నీటి కొరత ఏర్పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో నాట్లు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. మరోవైపు పత్తి, ఇతర పంటలు కాత, పూత దశకు చేరుకున్నాయి. ఈ దశలో తగినంత తేమ అందకపోతే దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్!

**మూడవ రోజు అసెంబ్లీలో తీవ్ర గందరగోళం**

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : మూడవ రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. మొన్న ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ చుట్టూ పరిణామాలపై బుధవారం అసెంబ్లీలో రచ్చ ప్రారంభంగా కాగా.. శుద్ధి అంశంపై చర్చ పెట్టాలని ప్రభుత్వం కోరింది. కానీ అటు బీఆర్ఎస్ మాత్రం కేసీఆర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వ్యాఖ్యల మీద చర్చకు పట్టు బట్టింది. అందుకు స్పీకర్ నిరాకరించడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది, వెల్‌లోకి వచ్చి నిరసన తెలపడం, సభను అడ్డుకోవడంతో బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదించడంతో ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారు స్పీకర్. సస్పెండ్ అయిన వారిలో కేటీఆర్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, గంగుల సహా 20 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

ఇదిలా ఉండగా అటు శాసన మండలిలోనూ తీవ్ర గందరగోళం నెలకొంది. మొన్న అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణాల నేపథ్యంలో ఇద్దరు ఎమ్మెల్సీల వ్యవహారం ఎథిక్స్ కమిటీకి వెళ్లింది. ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేశారు శాసనమండలి ఛైర్మన్. దీంతో ఎథిక్స్ కమిటి ఏం నిర్ణయం తీసుకోబోతుందనే దాని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# ప్రశ్నించినందుకే కక్షసాధింపు...

- గవర్నర్‌కు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు
- సస్పెన్షన్ అనంతరం గవర్నర్‌ను కలిసిన గులాబీదళం
- న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం... కేటీఆర్



పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : శాసనసభ సమావేశాల నేపథ్యంలో తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య చెలరేగిన వివాదం రోడ్డుకెక్కింది. అసెంబ్లీ ప్రస్తుత సమావేశాల నుంచి తమ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని పార్టీ ప్రతినిధి బృందం లోక్ భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిసింది. ఈ రెండు రోజులుగా చోటుచేసుకుంటూ వస్తోన్న పరిణామాలను ఆయన దృష్టికి తీసుకెళ్లింది.

సస్పెన్షన్‌కు గురైన ఎమ్మెల్యేలతో కలిసి గవర్నర్‌ను కలిసిన కేటీఆర్ సభలో తమకు జరిగిన అన్యాయాన్ని, ప్రజాస్వామ్య విలువల ఉల్లంఘనను వివరించారు. ప్రజలకు సంబంధించిన కీలక సమస్యలు, హామీలపై తాము ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఈ కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించిన తమ ప్రజాప్రతినిధులపై సస్పెన్షన్ వేటు వేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు.

శాసనసభ, బయట చోటు చేసుకున్న అవాంఛనీయ పరిణామాలపై గవర్నర్‌కు తాము పూర్తి ఆధారాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించినట్లు కేటీఆర్ వెల్లడించారు. మైకులు కట్ చేసి, తమ గొంతు నొక్కే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన గవర్నర్.. వెంటనే డీజీపీతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని పిలిపించి మాట్లాడతానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. గవర్నర్ హామీతో తమకు తప్పకుండా న్యాయం జరుగుతుందని భావిస్తున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇక్కడ న్యాయం జరక్కపోతే తదుపరి కార్యాచరణకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. అవసరమైతే ఢిల్లీ వెళ్లి జాతీయ మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయిస్తామని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతులలో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై సస్పెన్షన్ వేటు వేయడం అత్యంత విచారకరమని, దీనిపై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. కొన్ని పరిణామాల పట్ల స్వయంగా క్షమాపణలు చెప్పినప్పటికీ, తమ నేతలపై ఏకపక్షంగా సస్పెన్షన్ వేటు వేయడం వెనుక అధికార కాంగ్రెస్ వైఖరి స్పష్టమవుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# కాళోజి స్ఫూర్తితో తెలంగాణ భాషను పరిరక్షించాలి



పీపుల్స్‌డైరీ-నడికూడ : తెలంగాణ ప్రజల భాష, యాస, సంస్కృతి, జీవన విధానాన్ని తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజాకవి కాళోజి నారాయణరావు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ అన్నారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల సమస్యలను, వారి జీవన విధానాన్ని, మాతృభాషపై ఉన్న మమకారాన్ని తన సాహిత్యం ద్వారా ప్రతిబింబించారని తెలిపారు. తెలంగాణ భాషలోని ప్రత్యేకతను, మాధుర్యాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లఖావత్ దేవ,పుల్లూరి రామకృష్ణ, ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ బండి శ్వేత ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళోజీ అడుగుజాడల్లో నడవాలి

- శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్
- ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు





ఖమ్మం, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) : తెలంగాణ వైతాళికుడు, ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) వేడుకలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి శిక్షణా సహాయ కలెక్టర్ పారస్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పారస్ కుమార్ మాట్లాడుతూ... సమాజంలోని అన్యాయాలను, అక్రమాలను తన కలం బలం ద్వారా ఎండగట్టిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతి పరిరక్షణకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాచైతన్యమే ఊపిరిగా జీవించిన కాళోజీ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని, ఆయన చూపిన బాటలో, అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, కేర్ టేకర్ వెంకన్న, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజీ నారాయణరావు సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# చాపకింద నీరులా...

- పేదల బియ్యం గ(పె)ద్దల పాలు....
- ప్రజాప్రతినిధి ముసుగులో అడ్డదారి..!
- కీలకంగా దళారుల వ్యవస్థ...
- రూ.15కు కొనుగోలు.. రూ.30కి మిల్లులకు తరలింపు..!
- కోట్లు కొల్లగొడుతున్న అక్రమార్కులు?
- గణపురం మండలంలో చర్చనీయాంశం



పీపుల్స్‌డైరీ (నిఘా టీం): ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధి హోదాను అడ్డుపెట్టుకుని పీడీఎస్ బియ్యం అక్రమ దందాకు తెరలేపారనే ఆరోపణలు గణపురం మండలంలో కలకలం రేపుతున్నాయి. మండలంలోని ఓ గ్రామంలో గ్రామ ప్రజాప్రతినిధి ముసుగులో చాపకింద నీరులా ఈ వ్యవహారం సాగుతున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని దళారుల ద్వారా సేకరించి, అనంతరం మిల్లులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలోని వివిధ ప్రాంతాల్లో దళారులు కిలో రూ.15 చొప్పున పీడీఎస్ బియ్యాన్ని సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ బియ్యాన్ని కిలో రూ.16 చొప్పున సంబంధిత ప్రజాప్రతినిధికి అప్పగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇలా దళారుల ద్వారా సేకరించిన బియ్యాన్ని పెద్ద మొత్తంలో ఒకచోట చేర్చి, అనంతరం కిలో రూ.30 చొప్పున మిల్లులకు తరలిస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. కిలో బియ్యంపై కొనుగోలు ధరకు, మిల్లులకు తరలించే ధరకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో ఈ వ్యవహారం వెనుక పెద్ద మొత్తంలో అక్రమ లాభాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేదల కడుపు నింపాల్సిన పీడీఎస్ బియ్యం దళారుల చేతుల్లోకి వెళ్లి, అక్కడి నుంచి మిల్లులకు చేరుతున్నట్లు ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. ఇంతటి వ్యవహారం సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారుల నిఘా ఎందుకు కొరవడిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బియ్యం ఎక్కడి నుంచి సేకరిస్తున్నారు? ఎవరు కొనుగోలు చేస్తున్నారు? ఎక్కడ నిల్వ చేస్తున్నారు? ఏ వాహనాల్లో తరలిస్తున్నారు? ఏ మిల్లులకు చేరుతోంది? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరిపితే అక్రమ దందా వెనుక ఉన్న అసలు వ్యవహారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధి పేరు తెరపైకి రావడంతో ఈ వ్యవహారానికి రాజకీయ అండదండలు ఉన్నాయా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఆరోపణలపై అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చాల్సిన అవసరం ఉంది. పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోళ్లు, నిల్వలు, రవాణాపై అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని స్థానికులు కోరుతున్నారు. పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని అంటున్నారు.

# న్యాయానికి కాలదోషం..!

(మొదటి పేజీ తరువాయి)

పెద్దదిగానే ఉంది.

**తెలంగాణలోనూ పెద్ద భారం**

తెలంగాణ హైకోర్టులోనూ కేసుల సంఖ్య 2.36 లక్షలకు పైగానే ఉంది. ఇందులో లక్షకు పైగా కేసులు ఐదేళ్లకు మించి పెండింగ్‌లో ఉన్నాయి. అంటే కొత్త కేసులు వస్తున్నా పాత కేసులు పూర్తిగా తగ్గడం లేదు. గత కొన్నేళ్ల లెక్కలు చూస్తే కొన్ని తగ్గుతున్నాయి. 2021లో 2.40 లక్షల కేసులు ఉండగా.. 2024లో 2.29 లక్షలకు తగ్గాయి. కానీ 2025 చివరికి మళ్లీ 2.33 లక్షలకు చేరాయి. దీంతో కేసుల సంఖ్య తగ్గించడమే కాకుండా, పాత కేసులు త్వరగా పూర్తి చేయడంపైనా దృష్టి పెట్టాల్సిన అవసరం కనిపిస్తోంది.

**ప్రతి లెక్క వెనుక ఒక బతుకు**

కోర్టు లెక్కల్లో ఒక కేసు అంటే ఒక సంఖ్య మాత్రమే. కానీ ఆ కేసు వెనుక ఒక కుటుంబం ఉండొచ్చు. ఆస్తి గొడవ కావచ్చు. డబ్బు సమస్య కావచ్చు. ఉద్యోగం, కుటుంబ సమస్య, ప్రమాదం లేదా మరో ఇబ్బంది కావచ్చు. తీర్పు ఆలస్యం అయితే సమస్య కూడా అలాగే కొనసాగుతుంది. ఆస్తి విషయంలో అయితే ఆ భూమి ఎవరికి దక్కుతుందో తెలియదు. డబ్బు విషయం అయితే రావాల్సిన మొత్తం చేతికి అందదు. కుటుంబ సమస్య అయితే ఇంట్లో గొడవ అలాగే ఉంటుంది. అందుకే కేసు త్వరగా పూర్తవ్వడం చాలా ముఖ్యం.

**ఏం చేయాలి?**

ఈ పెండింగ్ కేసులను మరింత తగ్గించాలంటే ఏం చేయాలి.. అంటే పాత కేసులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. ఐదేళ్లు, పదేళ్లు దాటిన కేసులను ప్రత్యేకంగా చూసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు ఉండాలి. ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయాలి. కోర్టుల్లో సిబ్బంది, మౌలిక సదుపాయాలు పెంచాలి. అవసరం లేని వాయిదాలు తగ్గాలి. పోలీసు, రెవెన్యూ శాఖల నుంచి రావాల్సిన నివేదికలు సమయానికి రావాలి. సాక్షులు సమయానికి హాజరయ్యేలా చూడాలి. రెండు వర్గాలు మాట్లాడుకుని సమస్యను ముగించుకునే కేసులను లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం వైపు తీసుకెళ్లాలి.



# ఘట్‌కేసర్-కాజీపేట మధ్య నాలుగో లైన్

(మొదటి పేజీ తరువాయి)

అదనపు లైన్ అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రైళ్లతో పాటు సరకు రైళ్లను కూడా మరింత సమర్థంగా నడిపే అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఈ మార్గంలో రైళ్ల రద్దీ ఎక్కువగా ఉండటంతో కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, సరకు రవాణాను పెంచడం వంటి అంశాల్లో పరిమితులు ఉన్నాయి. నాలుగో లైన్ నిర్మాణంతో ఈ సమస్య కొంతవరకు తగ్గే అవకాశం ఉంది. ప్రయాణికుల రాకపోకలు వేగవంతం కావడంతో పాటు రైళ్ల నిర్వహణలోనూ వెసులుబాటు ఏర్పడనుంది. ఘట్‌కేసర్-కాజీపేట రైల్వే మార్గం తెలంగాణలోని కీలక ప్రాంతాలను కలుపుతుంది.

తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో మొత్తం 5 మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి మొత్తం అంచనా వ్యయం రూ.10,021 కోట్లుగా ఉంది. దక్షిణాదిలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల్లో 110 కిలోమీటర్ల ఘట్‌కేసర్-కాజీపేట నాలుగో లైన్.. అరక్కోణం-రేణిగుంట మధ్య 77 కిలోమీటర్ల మేర 3వ, 4వ లైన్లు.. వైట్‌ఫీల్డ్-బంగారపేట మధ్య 47 కిలోమీటర్ల మేర 3వ, 4వ లైన్లు.. హోసూరు-ఓమలూరు మధ్య 147 కిలోమీటర్ల డబ్లింగ్.. సేలం-కరూర్-దిండిగల్ మధ్య 159 కిలోమీటర్ల డబ్లింగ్ ప్రాజెక్టులు ఉన్నారు. ఈ 5 ప్రాజెక్టులు 4 రాష్ట్రాల్లోని 17 జిల్లాల మీదుగా సాగనున్నాయి.

పీపుల్స్‌డైరీ
వరంగల్
గురువారం, 10 సెప్టెంబరు 2026
సంపుటి : 18, సంచిక : 177



# భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు

## జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్



**భూపాలపల్లి సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ..** కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్. తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమాల గొంతుక కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల సమస్యలను తన రచనలు, కవిత్వం ద్వారా సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో, సామాజిక విలువలను పెంపొందించడంలో ఆయన సాహిత్యం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కాళోజీ గారి 'నా గొడవ' వంటి రచనలు ప్రజల ఆలోచనా విధానా న్ని ప్రభావితం చేసి, అ న్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించాయని తెలిపారు. ఆయన ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత వంటి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసా గించాలని సూచించారు. కాళోజీ నారా యణరావు ఆశ యాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేం దుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అంకితభావంతో కృషి చేయాలని అడిషనల్ ఎస్పీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రత్నం, పూర్ణచందర్, కాశీరాం, ఆర్ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కాళోజి:బిఆర్ఎస్ మండల నాయకుల ఘన నివాళి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ ) :** తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి (తెలంగాణ భాషా దినోత్సవం) సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తాలో కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ....కాళోజి తెలంగాణ ఆత్మగౌరవానికి, అన్యాయంపై తిరుగుబాటుకు నిలువెత్తు రూపమని కొనియాడారు. అక్షరాన్ని ఆయుధంగా మలచి,తెలంగాణ మాండలికం యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన యోధుడు కాళోజి అని గుర్తుచేసారు. "పుట్టుక నీది.. చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ఆయన పిలుపు ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి నిరంతరం స్ఫూర్తిని ఇచ్చిందని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాళోజికి తగిన గుర్తింపునిస్తూ, వరంగల్‌లోని హెల్త్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టడమే కాకుండా, కాళోజి కళాక్షేత్రాన్ని నిర్మించి ఆయన జ్ఞాపకాలను చిరస్మరణీయం చేసిందని వివరించారు. పాలకులను ప్రశ్నించే గొంతుకగా,ప్రజా సమస్యలకై అనుక్షణం తపించిన మహనీయుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్,మాజీ అధ్యక్షులు మార్పాటి మహేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ సల్పాల తిరుపతి,మండల నాయకులు కండె సుధాకర్, గుడికందుల రాజు,అంబాల చక్రపాణి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్‌ను కరీంనగర్‌లో కలపాలి..సంగారెడ్డి ప్రయాణ బాధలకు చరమగీతం పాడాలి

## ఖమ్మం వెంకటేశం-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 9 :** కొత్త జిల్లాల ఏర్పాటు జరిగి పదేళ్లు గడుస్తున్నా హుస్నాబాద్ ప్రాంత ప్రజల పరిపాలనా కష్టాలు తీరలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకటేశం అన్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల ప్రజలు పలు ప్రభుత్వ పనుల కోసం ఇప్పటికీ సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరిగేషన్, న్యాయస్థానం, ఆబ్కారీ శాఖలకు సంబంధించిన పనులతోపాటు వివిధ కుల, యువజన, ఇతర సంఘాల రిజిస్ట్రేషన్ల కోసం సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో ప్రజలకు సమయం, డబ్బు వృథా అవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలకు పరిపాలనను చేరువ చేయడమే లక్ష్యంగా కొత్త జిల్లాలు ఏర్పాటు చేశామని చెప్పిన ప్రభుత్వాలు.. హుస్నాబాద్ ప్రాంత ప్రజలను మాత్రం మరో జిల్లా కేంద్రానికి ఎందుకు పంపుతున్నాయని ప్రశ్నించారు. పదేళ్లుగా ఈ సమస్యను బీఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా తక్షణం స్పందించాలని కోరారు. హుస్నాబాద్ ప్రాంతాన్ని తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. అది సాధ్యం కానిపక్షంలో హుస్నాబాద్‌లోనే అవసరమైన జిల్లా స్థాయి ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజల పనులు స్థానికంగానే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని ఖమ్మం వెంకటేశం హెచ్చరించారు.



# ప్రజల గొంతుకగా నిలిచిన ప్రజాకవి కాళోజి

## హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 9 :** తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ.. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల జీవన విధానాన్ని తన రచనలు, కవితల ద్వారా ప్రపంచానికి చాటిన మహనీయుడు కాళోజి అని అన్నారు. ప్రజల కష్టాలు, సమస్యలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తూ అన్యాయం, అక్రమాలపై నిర్భయంగా ప్రశ్నించారని తెలిపారు. తెలంగాణ భాషకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో కాళోజి చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ కాళోజి రచనల్లో తెలంగాణ ప్రజల జీవన విధానం, భాషా యాస, సంస్కృతి స్పష్టంగా కనిపిస్తాయని అన్నారు. ప్రజల పక్షాన నిలిచి, ప్రజల గొంతుకగా కాళోజి చేసిన సాహిత్య సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వి.వెంకటరమణ మాట్లాడుతూ కాళోజి కేవలం కవి మాత్రమే కాకుండా ప్రజా చైతన్యవాది అని అన్నారు. సామాజిక సమస్యలు, ప్రజల హక్కులపై తన కలంతో పోరాడిన కాళోజి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎండి. హసన్ మాట్లాడుతూ కాళోజి కవిత్వం తెలంగాణ నేల వాసనను, ప్రజల మనోభావాలను ప్రతిబింబించిం దన్నారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకోవడంతోపాటు తెలంగాణ భాష, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొండ రజిత, సావుల మంజుల, బొలిశెట్టి రాజు,భూక్య సంపత్ నాయక్, కేశవేని రమేష్, గోపగోని శోభన్ గౌడ్, బొల్లి శ్రీనివాస్ ,కోఆప్షన్ సభ్యులు ఖాతాఏమారుపాక గ్లోరీనా, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన



**హుజురాబాద్ సెప్టెంబర్ 09, ( పీపుల్స్ డైరీ):** ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులను ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ హుజురాబాద్ మండల కన్వీనర్ కదిరే రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వారికి నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు సెప్టెంబర్ 8న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించేందుకు ఆశా వర్కర్లు సిద్ధమయ్యారని, అయితే హైదరాబాద్‌కు వెళ్లకుండా పలుచోట్ల పోలీసులు ముందస్తు అరెస్టులు చేసి నిర్బంధించారని ఆరోపించారు. ఈ అరెస్టులకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఆరు రోజుల అసెంబ్లీ సమావేశాల్లోగా ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ప్రకటించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 14న ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రంలోని అన్ని డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఒకవైపు ప్రజాపాలన అంటూనే మరోవైపు నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని రమేష్ అన్నారు. ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 4న పోలీసులకు అనుమతి కోరుతూ లేఖ ఇచ్చినా అనుమతి ఇవ్వకుండా నిర్బంధాలు చేపట్టడం సమంజసం కాదని ప్రశ్నించారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.వి. రమతో పాటు పలువురు నాయకులు, వేలాది మంది ఆశా వర్కర్లను ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నిర్బంధాలతో ఉద్యమాలను అడ్డుకోలేరని, ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సెప్టెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ మండల అధ్యక్షురాలు తాడూరి లత, కమిటీ సభ్యులు కాళేశ్వరం పుష్పలత, ఎం.డి. మాదిన, మోషం విజయలక్ష్మి, గురుకుంట్ల తిరుపతి, చొప్పదండి సునీత, సరిత, అరుణ, శారద తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచుల అరెస్ట్ అప్రజాస్వామికం

## మాజీ సర్పంచ్ ల అసెంబ్లీ ముట్టడి బగ్నం



**రేగొండ సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ..** గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన తమను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నుండి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు జరుగుతున్న సందర్భంగా ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ, గోరి కొత్తపల్లి మండలలకు చెందిన మాజీ సర్పంచ్లు వెళ్లకుండా గోరి కొత్తపల్లి, రేగొండ, పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కొందరిని సొంత ఊర్లలోనే ఇళ్ల వద్ద నిర్బంధించారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ.. అప్పులు చేసి గ్రామాల అభివృద్ధి చేసిన తమకు బిల్లులు మంజూరు చేయకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. బాధలు చెప్పుకునేందుకు వస్తే అక్రమంగా అరెస్ట్ చేసి తమ గొంతులు నొక్కుతున్నారని మండిపడ్డారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో గాంధీ నగర్ మాజీ సర్పంచ్ దండెబోయిన సంతోష్, సుదరబోయిన విష్ణు లు ఉన్నారు..

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన వొడితల ప్రణవ్



**హుజురాబాద్ సెప్టెంబర్ 09, ( పీపుల్స్ డైరీ) :** ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడుతూ, వారి సొంతింటి కలను సాకారం చేస్తున్నామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుడి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వొడితల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్, ప్రజాప్రతినిధులు, జూపాక గ్రామ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాలపల్లిలో బోరు బావి పునరుద్ధరణ పనులకు శ్రీకారం



**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 9 :** హుస్నాబాద్ మండలం మాలపల్లి గ్రామంలో భూగర్భ జలాలను పెంపొందించేందుకు బోరు బావి నీటి పునరుద్ధరణ గుంత నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ వెన్న స్వర్ణలతరాజు శ్రీకారం చుట్టారు. పనుల ప్రారంభానికి ముందుగా ముగ్గు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షపాతం తగ్గడం, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గి నీటి కొరత ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఇంకుడు గుంతలు, బోరు బావుల నీటి పునరుద్ధరణ గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అధికారుల సహకారంతో అవసరమైన ప్రాంతాల్లో ఇలాంటి పనులను విస్తృతంగా చేపట్టి గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడడమే లక్ష్యమన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గ్రామంలోని బావుల్లో పూడికతీత పనులు చేపట్టడంతోపాటు అవసరమైన చోట కొత్త బావులు తవ్వించేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు సర్పంచ్ స్వర్ణలత తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి పద్మ, విస్తరణ అధికారి పరశురాములు, సాంకేతిక సహాయకుడు భాస్కర్, పంచాయతీ కార్యదర్శి దివ్య, వార్డు సభ్యుడు బత్తుల వీరస్వామి, క్షేత్ర సహాయకురాలు బత్తుల రేణుక తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ నారాయణరావుకు ఘన నివాళులు



**హుజురాబాద్, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ):** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్‌రావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు తెలంగాణ సమాజం, సాహిత్య రంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా సమాజానికి చాటిచెప్పిన కాళోజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
గురువారం, 10 సెప్టెంబరు 2026
సంపుటి : 18, సంచిక : 177


## ముందస్తు అరెస్టులకు పేరుతో వేధింపులు

**మాజీ సర్పంచులు వీరమల్ల రవీందర్ రెడ్డి రేగుల సుమలత అశోక్**



**సైదాపూర్ సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలంలోని పోలీస్ స్టేషన్లో మాజీ సర్పంచులు వీరమల్ల రవీందర్ రెడ్డి రేగుల సుమలత అశోక్ లు మాట్లాడుతూ ఎలక్షన్లకు ముందు సర్పంచులు ఇబ్బంది పడుతున్నారు వారి బిల్లులు కేసీఆర్ ఇవ్వడం లేదు మా ప్రభుత్వం రాగానే మొత్తం మాజీ సర్పంచ్ల బిల్లులు పెండింగ్ లేకుండా చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మాజీ సర్పంచ్లకు సంబంధించిన బిల్లులు చెల్లించకపోగా తరచు ముందస్తు అరెస్టుల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం శోచనీయం నాకు రావలసిన బిల్లులు చెల్లించమంటే గత ప్రభుత్వంలో చేసిన బిల్లులు నేనెలా చెల్లిస్తామని మాట్లాడుతున్నారు గత ప్రభుత్వంలో చేసిన పనులను స్మశానవాటికలను గ్రామపంచాయతీ భవనాలను ఎందుకు వాడుకుంటున్నారని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్న ఎంతోమంది మాజీ సర్పంచులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న ఈ ప్రభుత్వానికి కొంచమైనా చలనం లేకుండా పోయింది ఆత్మహత్యల చేసుకున్న కుటుంబాల ఉసురు తాకి నీ ప్రభుత్వం మట్టి కొట్టుకుపోతుందని ఈ సందర్భంగా అన్నారు

## కరాటే విద్యతో ఆత్మరక్షణతో పాటు ఆత్మవిశ్వాసం



**హుజురాబాద్, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** కరాటే విద్య విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుందని బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, జేఏసీ నాయకుడు ఉప్పు శ్రీనివాస్ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ మోడల్ హైస్కూల్‌లో గ్లోబల్ షటోకాన్ కరాటే-డూ ఇండియా అకాడమీ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ ఎస్కే. జలీల్ వద్ద శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఎల్లో బెల్ట్‌లను వారు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరాటే మాస్టర్ ఎస్కే. జలీల్ కరాటే పట్ల అంకితభావంతో విద్యార్థులకు శిక్షణ అందిస్తూ, వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించేలా కృషి చేస్తున్నారని అభినందించారు. జలీల్ హుజురాబాద్‌కు చెందినవారు కావడం గర్వకారణమన్నారు. కరాటే శిక్షణ పిల్లల్లో శారీరక దృఢత్వాన్ని పెంచడంతో పాటు ముఖ్యంగా బాలికల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడు తుందని తెలిపారు. నేటి కాలంలో ప్రతి విద్యార్థి కరాటే వంటి ఆత్మరక్షణ విద్యను నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తమను తాము రక్షించుకోవడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ఇతరులకు సహాయం చేసే బాధ్యత రేపటి పౌరులపై ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను కరాటే శిక్షణకు ప్రోత్సహించాలని వారు సూచించారు.

## ఎల్కతుర్తి నూతన సీఐ శ్రీనివాస్‌ను సన్మానించిన..

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ ) :** ఎల్కతుర్తి మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన సీఐ కొండ్ర శ్రీనివాస్‌ను తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, మాదకద్రవ్యాల నివారణ, యువత భవిష్యత్తుపై సీఐతో నాయకులు విస్తృతంగా చర్చించారు. యువతను డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి వ్యసనాల నుంచి కాపాడేందుకు ప్రతి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో చైతన్య సదస్సులు నిర్వహించాలి. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు బైకులు నడపడంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు తల్లిదండ్రులకు నిబంధనలపై అవగాహన కల్పించాలి. విద్యార్థులకు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేలా ప్రోత్సహించాలి. డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలి. పోలీస్ శాఖ చేపట్టే ప్రతి మంచి కార్యక్రమానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సాతూరి రాజమౌళి, ధర్మారం ఉపసర్పంచ్ కొత్తపల్లి కళ్యాణి-వంశీ, కాదాసు రాజేష్, వేముల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం, వివి పాట్ గోదాము తనిఖీ



**భూపాలపల్లి సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ:** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం, వివి పాట్ గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు మరియు వివి పాట్ యంత్రాల భద్రతను పరిశీలించారు. గోదాంలో భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్లను తనిఖీ చేసి, ఎన్నికల సంగం సూచించిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు నిష్పాక్షికత కోసం ఈవిఎం, వివి పాట్ ల భద్రత అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల సంగం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి తనిఖీ చేయనున్నామని తెలిపారు. గోదాంను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీల్ వేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, నవీన్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలు వెంటనే నిర్మించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**



**ఇల్లంతకుంట సెప్టెంబర్ 09పీపుల్స్ డైరీ.** జమ్మికుంట మండలం నుండి పాలకులు పది సంవత్సరాల క్రితం ఇల్లందకుంట మండలంగా ఏర్పాటు చేసినప్పటికీ నేటికీ పక్కా ప్రభుత్వ భవనాలు నిర్మించకపోవడం సిగ్గుచేటని, వెంటనే ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున సిపిఎం పార్టీ ఇల్లందకుంట మండల కమిటీ సమావేశం తిప్పరపోయిన శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటంగా కొత్తగా మండలాలు ప్రకటించి విభజించినప్పటికీ నేటికీ ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించకపోవడం పాలకుల దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. మండల రెవెన్యూ కార్యాలయం టెంపుల్ కళ్యాణ మండపంలో అసౌకర్యాల మధ్య కొనసాగుతుందని, పోలీస్ స్టేషన్ టిటిడి అతిథి గృహంలో కొనసాగుతుందన్నారు. మండల విద్యాధికారి కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయలు రెండు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో నడపడం సిగ్గుచేటు అన్నారు. మండల వ్యవసాయ అధికారి కార్యాల యం రైతు వేదికలో కొన సాగించడం శోచనీయ మన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువులు చెప్పాల్సిన తరగతి గదుల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగించడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా కనిపిస్తుందన్నారు. దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్మించిన టిటిడి అతిథిగృహం పోలీస్ స్టేషన్కు నిలయంగా మారడం విచారకరమన్నారు నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా మండలంలో ప్రజల సౌకర్యార్థం నూతన భవనాలు నిర్మించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. అనేక దఫాలుఎగా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన ఈటెల రాజేందర్ కూడా మండలాన్ని పూర్తిగా విస్మరించారని, మండల ప్రజల ఆగ్రహానికి పాలకులు గురికాక తప్పదు అన్నారు. వెంటనే రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ మండలం కేంద్రంలో నూతన ప్రభుత్వ భవనాలు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. మండలంలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్తును నిరంతరాయంగా, ఏలాంటి కోతలు లేకుండా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల పది నుండి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు వీధి వీధిన, గ్రామ గ్రామాన జరుపుకోవాలన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన విరోచిత చారిత్రాత్మకమైన పోరాటాన్ని నేటి తరానికి అందించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దొరలకు, భూస్వాములకు జాగీర్దార్లకు, జమీందారులకు, వ్యతిరేకంగా నాడు సాగించిన పేద ప్రజల సాయుధ పోరాటంతో 10 లక్షల ఎకరాల భూమి పేదల పరమైందన్నారు. ఆ పోరాటంలో కులాలకు, మతాలకు ప్రాంతాలకు, అతీతంగా దున్నేవానికి భూమి దక్కాలని పోరాటం నిర్వహిస్తే, ఆ పోరాటంలో ఇసుమంతైన పాత్ర లేని బిజెపి, ఆర్ఎస్ఎస్ శక్తులు హిందూ,ముస్లిం కొట్లాటగా చిత్రీకరిస్తూ ఉద్యమాన్ని వక్రీకరిస్తున్నాయన్నారు. బిజెపి వక్రభాష్యాలను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 11న జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఎం సీనియర్ నాయకులు అఖిలభారత రైతు సంఘం ఉపాధ్యక్షులు అమరజీవి కామ్రేడ్ సారంపెల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. స్థానిక సమస్యలపై ఎక్కడికక్కడ అనునిత్యం, ప్రజల పక్షాన ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి చెల్పూరి రాము, మండల కమిటీ సభ్యులు కొత్తూరి మల్లయ్య, గ్యారంపల్లి సంతోష్, జముఖం వెంకన్న, రమేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు..ఎమ్మెల్యే పై పోలీస్ స్టేషన్ లో బిఆర్ఎస్ ఫిర్యాదు




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ ) :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ భీమదేవరపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మండల అధ్యక్షుడు మండల సురేందర్ నేతృత్వంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు బుధవారం పోలీస్ స్టేషన్ కు వెళ్లి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ.....రాష్ట్రంలో ప్రస్తుతం దుర్యోధన, దుశ్శాసన దుర్వినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సకల దేవతల పై ఒట్టేసి ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక, తమ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. "ఆడలేక మద్దెల దరువు" అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి ఉందని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ కెరటం, రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కేసీఆర్ ఫామ్‌హౌస్ ముందు చావు డప్పు కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన గొప్ప ఉద్యమ నాయకుడిని "రాష్ట్రానికి పట్టిన పీడ" అని మాట్లాడటం, ఆయన చావును కోరుకోవడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు,పాశవిక మనస్తత్వానికి నిదర్శనమని అన్నారు. కేసీఆర్ పై ఇష్టారాజ్యంగా మాట్లాడితే రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెబుతారని, ఈ మాటలకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మార్పాటి మహేందర్ రెడ్డి, సల్పాల తిరుపతి, రాగం రమేష్, కండే సుధాకర్, గుడికందుల రాజు, తాళ్ల జయంత్, అంబాల చక్రపాణి, మాడుగుల సుభాష్, పోలు మహేందర్, మద్దె రాజు, పోలు సదానందం, రచ్చ సంపత్, గురు సమ్మయ్య, సట్ల కిషన్, రేణిగుంట్ల రంజిత్, శిఖ పవన్, కొత్తగట్టు కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## విజిలెన్స్ ఎసిబి అధికారులు తీరుపై అనుమానాలు వ్యక్తంచేసిన బిజెపి నాయకులు

- **జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ అవినీతి పై విజిలెన్స్ ఎసిబి అధికారులు తీరుపై అనుమానాలు వ్యక్తంచేసిన బిజెపి నాయకులు**



**జమ్మికుంట సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ లో జరిగిన అవినీతి పై పత్రిక సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కనుమల్ల విజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపల్ లో జరిగిన అవినీతిని స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎందుకు ఖండించడం లేదని, ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రణవ్ బాబు పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు, కౌన్సిల్ తీర్మానం లేకుండా కింది స్థాయి అధికారులు నిధులు దుర్వినియోగం చేసినట్లయితే, దానికి కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బాధ్యులు అవుతారని, మున్సిపాలిటీ నిధులకు కమిషనర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (జజూా) గా వ్యవహరిస్తారని , తీర్మానం లేని బిల్లులు, అక్రమ చెల్లింపులు లేదా ఫండ్ విడుదలపై నిఘా పెట్టడం కమిషనర్ ప్రాథమిక విధి. అప్పటి కమీషనర్, చైర్మన్ లకి తెలియకుండా కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యే అవకాశం లేదని, వారిపై చర్యలు తీసుకోకుండా కింది స్థాయి సిబ్బంది పై చర్యలు తీసుకోవడంలో ఏసీబీ, విజిలెన్స్ అధికారులపై అనుమానాలు వ్యక్తం చేశారు, కోట్ల రూపాయల అవినీతి పై విజిలెన్స్ అధికారులు విచారణ పేరుతో ఆరునెలల పాటు కాలయాపన చేసి కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు ఉందని ఎద్దేవా చేశారు, కేవలం 32 లక్షల రూపాయలు మాత్రమే రికవరీ చేయాలని, కింది స్థాయి సిబ్బందిని బాధ్యులు చేయడం ద్వారా అప్పటి కమీషనర్, చైర్మన్ లకి విజిలెన్స్ అధికారులకు ఏమైనా లోపాయికారీ ఒప్పందం కుదిరిందా అని అనుమానం వ్యక్తం చేశారు, జమ్మికుంట మున్సిపాలిటీలో జరిగిన భారీ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ మున్సిపాలిటీని అవినీతి కూపంగా మార్చితే ఊరుకునేది లేదని తక్షణమే ఈ నిధుల దుర్వినియోగంపై ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా మరియు ముట్టడి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓబిసి అధ్యక్షులు ఆకుల రాజేందర్, బచ్చు శివన్న, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆడువాల శ్రీధర్, కేస స్వరూప, గరెపల్లి నిరూపరాణి, ఆకుల తిరుపతి, పల్లపు రవి, కొండ్లె నగేష్, గంగాభవాని, పుల్లూరి ప్రశాంత్, రాయబారపు సురేష్, బల్సుకూరి రాజేష్, శ్రీవర్తి అఖిల్, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, యాంసాని సమ్మయ్య, పోలు వెంకటేష్, నెల్లి రాజు, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా ఆసుపత్రి నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ..** ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ వివిధ విభాగాలను, ఆసుపత్రి మౌలిక వసతులను పరిశీలించారు. క్యాజువాలిటీ, ఎంఆర్ఐ, ల్యాబ్, రిజిస్ట్రేషన్, క్రిటికల్ కేర్ యూనిట్, డయాలసిస్ యూనిట్ల ఏర్పాటును పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణలో డంప్ యార్డ్ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం, డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను తనిఖీ చేసి నాణ్యత పాటించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న 140 పడకల సామర్థ్యాన్ని 230 పడకలకు పెంచేందుకు అవసరమైన భవనాలు, వైద్య పరికరాలు, సిబ్బంది తదితర వనరులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆసుపత్రి సూపరి ంటెండెంట్‌ను ఆదేశించారు. ఓపీ రిజిస్ట్రేషన్ కేంద్రం వద్ద రోగులు ఇబ్బంది పడకుండా క్యూ లైన్లలో కూర్చునేలా షెడ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. పార్కింగ్, తాగునీరు, మరుగుదొడ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. రోగులు, వారి సహాయకుల వాహనాల కోసం ప్రధాన గేటు ఎడమ వైపున పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో అదనంగా మరో ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పాటు, అదనపు మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య పరికరాల టెండర్ ప్రక్రియ, అంబులెన్స్‌ల మరమ్మతులు, నిరంతర విద్యుత్, తాగునీటి సరఫరా, పారిశుద్య సిబ్బంది నియామకం తదితర అంశాలను సమీక్షించి, పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం తగదని, ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శానిటేషన్ సిబ్బంది హాజరు శాతం తక్కువగా ఉండటం, విధులకు సమయానికి హాజరు కాకపోవడంపై శానిటేషన్ సూపర్వైజర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది తప్పనిసరిగా విధులకు హాజరై సమయపాలన పాటించాలని, నిర్లక్ష్యం కొనసాగితే 10 రోజుల వ్యవధిలో పరిస్థితిని మెరుగుపరచకపోతే విధుల నుంచి తొలగించే చర్యలు చేపడతామని హెచ్చరించారు. విధులకు హాజరైన రోజులకు మాత్రమే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన కలెక్టర్, ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన 20 ప్రధాన అంశాలపై సమగ్రంగా చర్చించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వసంతకుమారి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట రత్నం, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, ఎన్పీడీసీఎల్ డీఈ పాపిరెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ దివ్య, అసిస్టెంట్ డైరెక్టర్ యాదగిరి, ఆర్ఎంఓ డాక్టర్ రాజేష్, టీజీఎంఐడీసీ అధికారులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి త్రికుటేశ్వరాలయంలో ఘనంగా నవగ్రహ ప్రతిష్ఠ

- శివలింగానికి ప్రత్యేక అభిషేకం....
- సమృద్ధిగా వర్షాలు కురవాలని పూజలు

**హుస్నాబాద్. టౌన్ :(పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 9 :** మండలంలోని తోటపల్లి గ్రామంలోని త్రికుటేశ్వరాలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్ఠాపన, శివలింగానికి ప్రత్యేక అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బంక లక్ష్మీ చందు ఆధ్వర్యంలో సన్నాయి మేళం, బాజా భజంత్రీల నడుమ పూజా కార్యక్రమాలు జరిగాయి.సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పోలురాజు, మాజీ పాఠశాల కమిటీ చైర్మన్ పోసవేణి కొమురయ్య, పాటు గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పోసవేణి రాధిక మల్లేష్, శాతవేణి స్రవంతి శ్రీకాంత్, శాతవేణి అశ్విని మహేష్, చేకుడు అనూష రవితేజ, పోసవేణి కుమార్, శాతవేణి అనూష చందు, బొంగుని రేణుక రమేష్, పోగుల కవిత సత్యనారాయణ, కొంగరి స్వరూప మల్లేశం, గుల్ల ఎల్లయ్య లక్ష్మయ్య, బొమ్మగాని రమ్య రాజ్‌కుమార్, ఆవుల సుశీల నారాయణ, అమ్ములు సత్యలక్ష్మి, జనగామ లక్ష్మణరావు, బొంపల్లి రామారావు, వల్లపు రేణుక, గుల్లే శ్రీనివాస్, ఐలవేణి లింగయ్య, పోలు నరసయ్య, జాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సదస్సుకు తరలిన ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు



**భీమదేవరపల్లి:సెప్టెంబర్ (పీపుల్స్ డైరీ ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు హన్మకొండ జిల్లాలో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పిఎస్,ఎమ్మెస్పీ జాతీయ సదస్సుకు హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం నుండి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సమాజంలో వర్గీకరణ సాధన, సామాజిక న్యాయం,హక్కుల పోరాటమే లక్ష్యంగా నిర్వహించిన ఈ జాతీయ సదస్సులో నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మాట్ల వెంకటస్వామి మాదిగ (ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి), వేల్పుల ప్రశాంత్ మాదిగ (భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు), కాదాసు ప్రవీణ్ మాదిగ (ఎమ్మెస్పి అధ్యక్షుడు), తాళ్ళపల్లి ఆశీర్వాదం మాదిగ కండె రమేష్ మాదిగ, సిఖ సురేష్ మాదిగ,పార్నందుల సురేష్ మాదిగ (ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు), పార్నందుల కుమారస్వామి మాదిగ,మిట్టపల్లి రమేష్ మాదిగ, కుమారస్వామి, కనకం రాజ్ కుమార్, మాద్గుల క్రాంతి మాదిగ (ముల్కనూర్ గ్రామ అధ్యక్షుడు), కనకం రమేష్ మాదిగ (రాం నగర్ గ్రామ అధ్యక్షుడు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, భవిష్యత్ కార్యాచరణకు అనుగుణంగా ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

# మాదిగల హక్కుల సాధన కోసం గ్రామ స్థాయిలో పోరాటాలను ఉధృతం చేయాలి

- ఎమ్మార్పిఎస్ ముల్కనూర్ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా మాదుగుల క్రాంతి మాదిగ ఏకగ్రీవ ఎన్నిక

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ ముల్కనూర్ గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా మాదుగుల క్రాంతి మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆశయాలకు అనుగుణంగా, మాదిగల హక్కుల సాధన కోసం గ్రామ



స్థాయిలో పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షుడు మాదుగుల క్రాంతి మాదిగ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ,గ్రామంలోని మాదిగల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాట్ల వెంకటస్వామి మాదిగ (హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి), వేల్పుల ప్రశాంత్ మాదిగ (భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు), మిట్టపల్లి రమేష్ మాదిగ (మండల ప్రధాన కార్యదర్శి), కనకం రమేష్ మాదిగ,ఇతర గ్రామ, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప సర్పంచులకు జాయింట్ చెక్ పవర్ రద్దు చేయాలి

- భూపాలపల్లి కలెక్టర్‌కు అన్ని మండలాల సర్పంచుల వినతి

**భూపాలపల్లి సెప్టెంబర్ 09 పీపుల్స్ డైరీ..** గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచులకు జాయింట్ చెక్ పవర్ రద్దు చేయాలని కోరుతూ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచ్లు మాట్లాడుతూ.. ఉప సర్పంచులకు జాయింట్ పవర్ ఇవ్వడంతో గ్రామాలలో నెలకొన్న పారిశుధ్య పనులు చేపట్టలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామ పంచాయతీలలో మహిళలు సర్పంచులుగా ఉన్నందున వారికి తెలువకుండానే చెక్కులు డ్రా చేస్తున్నారని తెలిపారు. ప్రజలచే ఎన్నుకోబడిన సర్పంచులకే చెక్ పవర్ ఉండేలా చూడాలని కోరారు. గ్రామాల్లో ఉన్న అభివృద్ధి పనులకు పెట్టుబడులు పెట్టి నిధులు రాక చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నిధుల కోసం గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ కు చెక్ పవర్ ఇవ్వడం ద్వారా కొన్ని గ్రామాల్లో



ఉపసర్పంచులు సంతకాలు చేయడానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఉప సర్పంచ్లకు కాకుండా పంచాయతీ సెక్రెటరీ చెక్ పవర్ ఇవ్వాలని కోరారు. మరికొన్ని గ్రామాల్లో మహిళా ఉపసర్పంచులు ఉండడంవల్ల వారికి ఎన్నిసార్లు సమాచారం అంది ంచిన వారి భర్తలు పెత్తనం చెలాయిస్తూ సర్పంచులను ఇబ్బం దులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచుల సంఘం నాయకులు జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# పోషణ్ మాసం కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కలెక్టర్ గారు పోషణ్ మాసం పోస్టర్‌ను ఆవిష్కరణ

**భూపాలపల్లి సెప్టెంబర్ 9,పీపుల్స్ డైరీ :**మహిళలు, చిన్నారులలో పోషకాహార స్థాయిని మెరుగుపరచడంతో పాటు పోషకాహారంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషణ్ మాసం--2026 కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐఏఎస్ సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించనున్న జాతీయ పోషణ్ మాసం కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది పోషణ్ మాసం కార్యక్రమాలను "మన అంగన్‌వాడీ -- మన బాధ్యత" అనే ప్రధాన అంశంతో



నిర్వహిస్తున్నామ న్నారు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, కిశోర బాలికలకు సమతుల్య ఆహారం, తగినంత ప్రోటీన్, పోషకాహారం, ఆరోగ్యం, చిన్నారుల ఎదుగుదల మరియు మానసిక వికాసంపై అవగాహన కల్పించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న వేడి వండిన ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సమాజ భాగస్వామ్యం, పోషకాహారం మరియు బాలల తొలిదశ అభివృద్ధి, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా మాతృ ఆరోగ్యానికి ఆర్థిక సహాయం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎల్. విజయలక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి జి. మల్లేశ్వరి, మహాదేవ్‌పూర్ సీడీపీఓ రాధిక, సూపర్‌వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధ మహిళలకు చీరల పంపిణీ



**హుజురాబాద్, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ):** పేదలు, వృద్ధుల సంక్షేమం కోసం గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రాజపల్లి గ్రామంలో 30 మంది పేద వృద్ధ మహిళలకు చీరలు పంపిణీ చేశారు.హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సూచించిన 30 మంది పేద వృద్ధ మహిళలకు ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్, సర్పంచ్ కటుకూరి మల్లారెడ్డి, ఉప సర్పంచ్ శనిగరపు ఐలయ్య చేతుల మీదుగా చీరలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. గ్రామంలోని పేద వృద్ధ మహిళలకు చీరలు అందించడం సంతోషకరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృపారాణి, వార్డు సభ్యులు గిన్నారపు లక్ష్మి, నోముల కోమల, పత్తి మంజుల, ఈర్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# మండుతున్న ఎండలు ఎండిన పైర్లు



**కమలాపూర్ సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని నేరెళ్ల గ్రామంలో ఎండుతున్న పొలాలను చూస్తూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న ఎల్లినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు రాక వాగులు వంకలు చెక్ డ్యాములలో నీటి కొరత, మండుతున్న ఎండ తీవ్రత వలన పొలాల్లోని పైర్లు ఎండిపోయి నేర్రల్ బారుతున్న పరిస్థితులు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రాల్లో లక్షలాది ఎకరాలలో వరి పత్తి వేరుశనగ కంది లాంటి పంటలు నిలువునా ఎండిపోతున్న పరిస్థితులు. వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఎండుతున్న పైరును చూసి రైతన్నలు గుండెలు బాదుకుంటున్నారు. వర్షాకాలమైన పండుతుందేమో అనుకొని ఆశతో అధిక సాగు వరి పై ఆధారపడ్డ రైతులు ఇప్పుడు గుండెలు బాదుకునే పరిస్థితి ఏర్పడింది. వరి వేసి పెద్ద మొత్తంలో నష్టపోయామని ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో. రైతులు గోల్కొండ శ్రీకాంత్, చల్ల రవీందర్, గోల్కొండ లక్ష్మీపతి, ఆకుల రమేష్, నాయక్ రఘుపతి , కొండం రాజయ్య, గోల్కొండ కుమారస్వామి, కోడూరు అజయ్, కొండం శంకర్, శివరాత్రి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**వాణివిద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో...**




**రేగొండ సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ..** వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వు రజిన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు మేడిపల్లి రమేష్ మాట్లాడుతూ. కాళోజీ నారాయణరావు గారి జీవితం, సాహిత్య ప్రస్థానం, తెలుగు భాషకు మరియు సమాజానికి ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, కాళోజీ గారి సాహిత్య సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, తాజోద్దీన్, రవీందర్, చంద్రమౌళి, దేవేందర్, సుమన్, ఓంకార్, స్వప్న, ఆస్ఫియా, అశ్విని, షహీద, కరుణశ్రీ, సుమలత, రమ్య, మున్ని తదితరులు, అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.తెలంగాణ భాషను కాపాడుకుందాం -- తెలంగాణ సాహిత్యాన్ని గౌరవిద్దామని పిలుపునిచ్చారు..

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు

**కోహెడ సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** రామంచ గ్రామం నుండి కోహెడ మీదుగా సిద్దిపేట కు బోలెరో వాహనంలో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా కోహెడ గ్రామ శివారులో కోహెడ పోలీస్ వారు ఒక బోలెరో వాహనాన్ని పట్టుకొని కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుని పై కేసు నమోదు చేయడం జరిగింది. బోలెరో వాహనం టీజీ 02-టీ -4931, జెట్టి అజయ్ సాగర్ వయసు 28 నవాబుపేట చిగురుమామిడి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు జైలు శిక్ష కూడా తప్పదని ఈ సందర్భంగా ఎస్ఐ పి అభిలాష్ హెచ్చరించారు.



# మహనీయుడికి ఘన నివాళులు

**కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినీ నిర్మల జయరాజు.**




**కోహెడ సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మన తెలంగాణ భాషను, యాసలోని మాధుర్యాన్ని తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి నివాళులు అర్పించిన కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినీ నిర్మల జయరాజు వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి, మండల అధికారులు తహశీల్దార్ నవీన్ కుమార్, ఎంపీడీవో కిష్టయ్య, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కరివేద చంద్రా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వరసిద్ధి మాహా మృత్యుంజయ స్వామి దేవాలయంలో భక్తులు సందడి



**కోహెడ సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** కోహెడ మండలం లో సముద్రాల గ్రామం లో శ్రావణమాస మాస శివరాత్రి ముగుస్తున్న సందర్భంగా శ్రీ వరసిద్ధి మాహా మృత్యుంజయ స్వామి దేవాలయం భక్తులు సందడి తో కిటకిటలాడింది స్వామి వారి కి రుద్రభిషేకం చేసి భక్తులు కొబ్బరికాయలు పండ్లుసమర్పించుకున్నారు.దేవాలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నివిధాలా భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. దేవాలయ అర్చకులు వీరభద్ర ఋషి ఒక ప్రకటనలో తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి

**డిమాండ్ చేసిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్**



**సైదాపూర్ సెప్టెంబర్ 9 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ మండలము లో ని, వెన్నంపల్లి ఆరేపల్లి గే ర్రపల్లి, సోమవారం గ్రామాలు పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకుని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్మికులకు గత ఎనిమిది సంవత్సరాల నుండి జీతాలు పెంచకుండా ప్రభుత్వాలుశ్రమ దోపిడీ చేస్తున్నాయని కనీస వేతనం 26000₹ రూపాయలు చెల్లించాలని, జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరికీ పిఎఫ్,ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని, అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కార్మికులందరికీ కనీస వేతనం ఉద్యోగ భద్రత పర్మినెంట్ చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల , అధ్యక్షులు ములుగురి ప్రేమ్ కుమార్ , ఉపాధ్యక్షులు తంగేళ్లపల్లి రాజమౌళి, కాష్పాక శ్రీనివాస్ కాష్పాక ఐలయ్య తదితర పాల్గొన్నారు.

# గుండెపోటుతో బి ఆర్ ఎస్ నాయకుడు మేకల రవి మృతి



**సైదాపూర్ సెప్టెంబర్ 9 ( పీపుల్స్ డైరీ) :**సైదాపూర్ మండల కేంద్రంలోని వెనకేపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ క్రియాశీలక సీనియర్ నేత మేకల రవీందర్ 56 వ్యవసాయ పనుల నిమిత్తం భావి వద్దకు వెళ్ళగా అక్కడనే అకస్మాత్తుగా గుండెపోటు రాగా అక్కడికక్కడే మృతి చెందాడు రవికి భార్య ఒక కూతురు ఒక కుమారుడు ఉ న్నారు అతని మృతితో కుటుంబంలో గ్రామమ-ంలో విషాదఛాయలు అలుముకున్నాయి గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండేవాడని మృతుడు బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉండేవారని పలువురు సంతాపము వ్యక్తం చేశారు మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని పలువురు తెలిపారు

# షీ టీమ్ అవగాహన సదస్సు...!

**సోషల్ మీడియా తోటి అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలి-షీ టీమ్ మెంబర్ స్వప్న**



**జమ్మికుంట : సెప్టెంబర్ 09పీపుల్స్ డైరీ:** కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు షీ టీమ్ మెంబర్ స్వప్న బుధవారం జమ్మికుంట ఒకేషనల్ కాలేజీ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలతో మాట్లాడుతూ కాలేజ్ అమ్మాయిలు సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల తోటి జాగ్రత్తగా ఉండాలని ఎవరిని కూడా నమ్మి ఫోటోలు పంపకూడదని, ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీమ్ సెల్ నెంబర్ కు 8712670759 ఫిర్యాదు చేయాలని ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉ ంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అన్నబోయిన రాజేందర్,అధ్యాపకులు సమ్మయ్య, అనిల్, రాజ్ కుమార్, శ్రీవాణి, మౌనిక, సతీష్, కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలి..

**కాళోజీ రచనలు ఉద్యమ స్ఫూర్తిని నింపాయి**

**హుస్నాబాద్. టౌన్: (పీపుల్స్ డైరీ) సెప్టెంబర్ 9** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని హుస్నాబాద్ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ చైర్మన్ వి.లలిత కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాళోజీ రచనలు వ్యవహారిక భాషలో సాగుతూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపాయని అన్నారు. తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలుగు అధ్యాపకుడు డి.రవీందర్‌ను ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది శాలువాతో సన్మానించారు. విద్యార్థులు సాహిత్యంపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పుస్తక పఠనాన్ని అలవాటుగా చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.సదానందం, బి.లక్ష్మయ్య, ఏ.సంపత్, ఎస్.కవిత, కే.స్వరూప, జీ.కవిత, ఆస్మా ఫిర్దోస్, ఓ.రాణి, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో విత్తనాల పంపిణీ వంటి అంశాల్లో మరింత చురుగ్గా వ్యవహరిస్తాం

- **ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ జనరల్ మేనేజర్ కి ప్రతిష్టాత్మక 'సీడ్స్‌మెన్ వార్షిక అవార్డ్స్-2026'**




**భీమదేవరపల్లి 09 సెప్టెంబర్ (పీపుల్స్ డైరీ ) :** ముల్కనూర్ కోఆపరేటివ్ రూరల్ క్రెడిట్ అండ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ మారుపాటి రాం రెడ్డి కి సీడ్స్‌మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక 'సీడ్స్‌మెన్ వార్షిక అవార్డు-2026'ను అందజేశారు.విత్తన రంగంలో రైతులకు అందిస్తున్న విశిష్ట సేవలు, నాణ్యమైన విత్తనాల ప్రోత్సాహం,సహకార వ్యవస్థ ద్వారా రైతుల సర్వాంగీణ అభివృద్ధికి చేస్తున్న కృషి, అలాగే వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను భాగస్వామ్యం చేయడంలో చూపుతున్న చొరవను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కెఎల్టి జి హెచ్ యూ వైస్ ఛాన్సలర్ డా. డి.రాజిరెడ్డి, టిఎస్ఎస్ఓఎసీఎ డైరెక్టర్ డా.ఎ.కిరణ్ కుమార్, సీడ్స్‌మెన్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎన్ వి రామకృష్ణ,కార్యదర్శి ఎ.రఘు వాసు ముఖ్య అతిథులుగా పాల్గొని రాం రెడ్డి ని అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ పురస్కారం ముల్కనూర్ సహకార సంఘం సమాజానికి,రైతులకు అందిస్తున్న సేవలకు లభించిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని సంఘ ప్రతినిధులు తెలిపారు.విత్తన ఉత్పత్తి,నాణ్యత నిర్వహణ, రైతులకు సకాలంలో విత్తనాల పంపిణీ వంటి అంశాల్లో మరింత చురుగ్గా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.రైతుల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, సహకార రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా వ్యవసాయం లో నూతన సాంకేతికతను జోడించి రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ అవార్డు సంఘ సిబ్బందికి, సభ్య రైతులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని, రాబోయే రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సహకార సంఘం వ్యవసాయ అధికారులు సంఘ శ్రీనివాస్, బోయినపెల్లి స్వామి రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు త్వరితగతిన పదోన్నతులు కల్పించాలి

**ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ):** వాణిజ్య పన్నుల శాఖలోని అన్ని క్యాడర్లకు డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ఏర్పాటు చేసి ఉద్యోగులకు త్వరితగతిన పదోన్నతులు కల్పించాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రఘునందన్ రావును అసోసియేషన్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్‌తో పాటు జి. ప్రభాకర్, పి. ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాణిజ్య పన్నుల శాఖలోని అన్ని క్యాడర్లలో డీపీసీ ఏర్పాటు చేసి పదోన్నతులు కల్పించాలని కోరారు. అలాగే జాయింట్ కమిషనర్, సీటీఓ కార్యాలయాల్లో కొత్త కంప్యూటర్లు, ఫర్నిచర్, ప్రింటర్లు, స్టేషనరీతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కొన్నేళ్లుగా బదిలీలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీనియర్ అసిస్టెంట్లు, ఏసీటీఓలు, డీసీటీఓలు, సీటీవోలు బదిలీల కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే బదిలీల ప్రక్రియ చేపట్టాలని కోరారు.ఉద్యోగ సంఘ నాయకుల వినతిపై ఎం. రఘునందన్ రావు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో బదిలీలు చేపడతామని, పదోన్నతుల కోసం డీపీసీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలకు అవసరమైన ఫర్నిచర్, కంప్యూటర్లు, స్టేషనరీ తదితర సామగ్రి సమకూర్చేందుకు ఇప్పటికే టెండర్లు పిలిచినట్లు ఆయన వెల్లడించినట్లు పేర్కొన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్న ఎం. రఘునందన్ రావుకు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండటంతో రాష్ట్రంలోని వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల్లో సంతోషం నెలకొందని ఆయన అన్నారు.



# వెన్నంపల్లి పీఏసీఎస్ పీఐసీ ఛైర్‌పర్సన్‌గా పంతంగి రవీందర్ గౌడ్

**13 మందితో నూతన కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు**



**సైదాపూర్ సెప్టెంబర్ 9 ( పీపుల్స్ డైరీ) :** వెన్నంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన పర్సన్ ఇన్‌ఛార్జ్ (పీఐసీ) కమిటీని ప్రభుత్వం నియమించింది. పీఐసీ కమిటీ ఛైర్‌పర్సన్‌గా పంతంగి రవీందర్ గౌడ్‌ను ఎంపిక చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఎదురుచూస్తున్న పాలకవర్గ నియామక ప్రక్రియను పూర్తిచేస్తూ సహకార శాఖ అధికారులు ఈ మేరకు ఆదేశాలు వెలువరించారు. మొత్తం 13 మందితో కూడిన ఈ నూతన కమిటీలో ఛైర్‌పర్సన్‌తో పాటు మరో 12 మందిని సభ్యులుగా ప్రభుత్వం నియమించింది.కమిటీ సభ్యులు వీరే..నూతన కమిటీలో సభ్యులుగా కింద పేర్కొన్న వారు ఎంపికయ్యారు.బీస నర్సయ్య నారగోని బాపన్న మొలుగూరి లక్ష్మీ బండి సరోజ సముద్రాల తిరుపతి పసికె కవిత అవునూరి పాపయ్య పెసరు తిరుపతి కౌడగాని కిషన్ రావు ఎండీ దస్తగిరి పాషా గంగిళ్ళ రాంరెడ్డి ఆవుల శ్రీనివాస్ వెన్నంపల్లి పీఏసీఎస్ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా నూతన కమిటీ పనిచేస్తుందని, తమ నియామకానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, నాయకులకు ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# శివాలయ నిర్మాణానికి విరాళం

**ఈ నెల 12న గిరి ప్రదక్షిణ**



**కోరుట్ల :** కోరుట్లలో రూ.3 కోట్ల అంచనా వ్యయంతో త్వరలో నిర్మించనున్న ద్వాదశ జ్యోతిర్లింగ సహిత శ్రీ శివాలయ నిర్మాణానికి పట్టణానికి చెందిన బింగి రమేష్-జ్యోతి దంపతులు రూ.11,111 విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమవంతు సహకారం అందించిన దంపతులను శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ గురుస్వామి, కార్యవర్గ సభ్యులు అభినందించి ఆశీర్వదించారు.భక్తులు, దాతలు ముందుకొచ్చి శివాలయ నిర్మాణంలో తమవంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ కోరింది. ఈ నెల 12న శనివారం ఉదయం 8 గంటలకు గిరి ప్రదక్షిణ ప్రారంభమవుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబటి శ్రీనివాస్ గురుస్వామి విజ్ఞప్తి చేశారు.

# ప్రమాదకర ప్రాంతాలను గుర్తించిన టాస్క్ పోర్స్ అధికారులు

- **రేగొండ నుండి మహాదేవ్ పూర్ వరకు ప్రమాద కర ప్రాంతాలను గుర్తించిన టాస్క్ పోర్స్ అధికారులు**



**భూపాలపల్లి సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ..** జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించి, ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలనే లక్ష్యంతో రేగొండ నుంచి మహాదేవపూర్ వరకు గుర్తించిన 'బ్లాక్ స్పాట్స్' (ప్రమాదకర ప్రాంతాలను) వివిధ శాఖల టాస్క్ ఫోర్స్ అధికారుల బుధవారం సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇటీవల నిర్వహించిన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు పోలీస్, రవాణా, నేషనల్ హైవేస్, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు రేగొండ--మహాదేవపూర్ రహదారిపై బ్లాక్ స్పాట్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రమాదాలకు ప్రధాన కారణాలను, రహదారి పరిస్థితులు, మలుపులు, వాహనాల వేగం తదితర అంశాలను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల హెచ్చరిక బోర్డులు, రేడియంట్ సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పాటు మలుపుల విస్తరణ, ఇతర ఇంజినీరింగ్ చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్లాక్ స్పాట్స్ వద్ద అవసరమైన తక్షణ మరియు శాశ్వత నివారణ చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. రహదారి ప్రమాదాల నివారణలో అన్ని శాఖలు సమిష్టి బాధ్యతతో పనిచేస్తూ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంయుక్త క్షేత్రస్థాయి పరిశీలనలో పోలీస్, రవాణా, నేషనల్ హైవేస్, ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్, ఈడార్ డిఅర్ ఎం చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కరకగూడెంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**కరకగూడెం, సెప్టెంబర్ 09(పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలంలోని చిరుమల్ల బాలుర ఆశ్రమ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రధానోపాధ్యాయులు తాటి రామచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో తెలుగు భాషా గొప్పదనం, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాషపై కవితలు, వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో చురుగ్గా పాల్గొని తమ ప్రతిభను చాటారు. గిడుగు రామ్మూర్తి, శ్రీశ్రీ వంటి మహాకవుల సేవలను గుర్తు చేసుకున్నారు. తెలుగు తల్లికి వందనం చేస్తూ, తెలుగు భాషను కాపాడుకోవడం, రోజూ మాట్లాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు



**శాయంపేట, సెప్టెంబర్ 9,(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని "పిఎం శ్రీ" మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రజా కవి కాళోజి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. తెలంగాణ భాష, సంస్కృతిల పరిరక్షణకు కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేశారు.విద్యార్థులు తెలంగాణ మాండలిక భాషా దినోత్సవం పురస్కరించుకొని ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. తెలుగు ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన , ఉపన్యాస , చిత్రలేఖనం వంటి తదితర పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారికి ప్రధానోపాధ్యాయురాలు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచనలు



**శాయంపేట, సెప్టెంబర్ 9,(పీపుల్స్ డైరీ) :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాయంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు, సభ్యులను శాయంపేట పోలీసులు పిలిపించి తగు సూచనలు, జాగ్రత్తలను తెలియజేశారు. శాయంపేట సీఐ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన, ఎస్ఐ పరమేశ్ సమక్షంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మండపాల వద్ద భద్రతా చర్యలు పాటించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, నిబంధనలకు అనుగుణంగా ఉత్సవాలు నిర్వహించాలని పోలీసులు సూచించారు. ప్రజలు, భక్తులు సహకరించి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.

## జిల్లా స్థాయిలో సత్తా చాటిన వివేకవర్ధిని విద్యార్థులు

- రాష్ట్ర స్థాయి సైన్స్ డ్రామా పోటీలకు ఎంపిక



కేసముద్రం సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరి ) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ ఆవరణలో బుధవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీల్లో కేసముద్రం పట్టణంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. సముద్రాల సంరక్షణ పునరుద్ధీకరణ" అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ డ్రామా అందరినీ ఆకట్టుకుంది. న్యాయనిర్ణేతలు వారి ప్రదర్శనను మెచ్చుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో దోహదపడతాయని అన్నారు. సముద్రాల సంరక్షణ నేటి ప్రపంచానికి అత్యంత అవసరమైన అంశమని, విద్యార్థులు సందేశాత్మకంగా ప్రదర్శించిన డ్రామా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందడం పాఠశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.డ్రామాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు నలమాస లాస్య, రాంపల్లి రఘువీర్, బానోతు హిమబిందు, గోవిందు వరుణ్, పింగిలి భవిష్య, పోలపల్లి ఆద్విక, పోలపల్లి తిలక్, చీర నందన్, బొల్లోజు శ్రీహరి తేజ, చేతి ఆశ్రయ జాయ్ లను, వారికి మార్గదర్శకం వహించిన గైడ్ టీచర్ మేకల విష్ణును కరస్పాండెంట్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్వేషం, విధ్వంస విధానాలతో కాంగ్రెస్ పాలన

**-మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** విద్వేషం, విధ్వంస విధానాలతో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విమర్శించారు. వెయ్యి రోజుల పాలనలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో చర్చ జరగకుండా వారి దృష్టిని మరల్చేందుకు కాంగ్రెస్ నేతలు తాజా రాజకీయాలకు తెరలేపి డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని ఆరోపించారు.



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోందని ఆ అసంతృప్తి, వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి మళ్లించే రాజకీయాలకు పాల్పడుతోందని అన్నారు. ప్రజల సమస్యలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు, ప్రభుత్వ వైఫల్యాలపై సమాధానం చెప్పకుండా ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ప్రజలను తప్పుదోవ పట్టించలేరని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## పోషణ్ మాసం విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



చిట్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) : మహిళలు చిన్నారులలో పోషకాహార స్థాయిని మెరుగుపరచడంతో పాటు పోషకాహారంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న 9వ జాతీయ పోషణ్ మాసం--2026 కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐఏఎస్ సూచించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహించనున్న జాతీయ పోషణ్ మాసం కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఈ ఏడాది పోషణ్ మాసం కార్యక్రమాలను మన అంగన్‌వాడీ-మన బాధ్యత అనే ప్రధాన అంశంతో నిర్వహిస్తున్నామన్నారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులు కిశోర బాలికలకు సమతుల్య ఆహారం తగినంత ప్రోటీన్ పోషకాహారం ఆరోగ్యం చిన్నారుల ఎదుగుదల మరియు మానసిక వికాసంపై అవగాహన కల్పించడంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న వేడి వండిన ఆహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సమాజ భాగస్వామ్యం పోషకాహారం మరియు బాలల తొలిదశ అభివృద్ధి ప్రధానమంత్రి మాతృ వందన యోజన ద్వారా మాతృ ఆరోగ్యానికి ఆర్థిక సహాయం వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు అంగన్‌వాడీ సిబ్బంది మరియు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా సంక్షేమాధికారి జి మల్లేశ్వరి మహాదేవ్‌పూర్ సీడీపీఓ రాధిక సూపర్‌వైజర్లు పోషణ్ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్-బీఆర్ఎస్ రాజకీయ డ్రామాలతో ప్రజా సమస్యలు పక్కదారి

**డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**



**నర్సంపేట, పీపుల్స్ డైరీ సెప్టెంబర్ 9 :** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అసెంబ్లీ సమావేశాలను గాలికి వదిలేసి, ఒకరిపై ఒకరు విమర్శలు, ఆరోపణలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నారని బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల ఓట్లతో గెలిచి అసెంబ్లీకి వెళ్లిన ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలపై చర్చించాల్సింది పోయి, అసెంబ్లీ ముట్టడి, ఆందోళనలు, పరస్పర దూషణలు, ఆరోపణలు--ప్రత్యారోపణలతో సభను రాజకీయ రణరంగంగా మార్చడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిపై సమగ్రంగా చర్చించి పరిష్కారాలు చూపాల్సిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజా సమస్యలను పక్కనపెడుతున్నాయని అన్నారు. ఇదే పరిస్థితి నర్సంపేటలో కూడా కనిపిస్తోంది. నర్సంపేటలో మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విగ్రహం కూల్చివేత ఘటన, దాని చుట్టూ జరుగుతున్న ధర్నాలు, ఆందోళనలు, పరస్పర విమర్శల కారణంగా నర్సంపేట రాజకీయాలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారుతున్నాయని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. నర్సంపేటలో ప్రజలు ఎదుర్కొంటున్న అసలు సమస్యలు మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట ప్రజలకు కావాల్సింది రాజకీయ రచ్చ కాదు.. అభివృద్ధి, మౌలిక వసతులు, ఉద్యోగ అవకాశాలు, మెరుగైన వైద్యం, నాణ్యమైన రోడ్లు, తాగునీరు ప్రజలకు జవాబుదారీ పాలన అని ఆయన అన్నారు.

మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సేవలను గౌరవించే విధంగా, నర్సంపేటలోని వివిధ పార్టీల నాయకులతో చర్చించి, అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకుని, పట్టణంలో ఒక పెద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా నర్సంపేట గౌరవం, చరిత్ర, ప్రముఖుల సేవలను గౌరవించే విధంగా అందరూ కలిసి ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ జూలూరు రోజా రాణి ,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డపల్లి నరసింహా రాములు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, నల్లబెల్లి అధ్యక్షులు తడుక వినయ్,మాజీ కౌన్సిలర్ జుర్రు రాజు,బిజెపి నియోజకవర్గ నాయకులు జూలూరు మనీష్ గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ,బచ్చు వెంకన్న, సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి,యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి రాము,పట్టణ నాయకులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్రబాబు, పొనుగోటి రవీంద్ర చారి పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజాకవి కాళోజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

**తహశీల్దార్ ముప్పు కృష్ణ**



నల్లబెల్లి సెప్టెంబర్ 09 (పీపుల్స్ డైరీ) : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ముప్పు కృష్ణ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ భాష, సంస్కృతుల పరిరక్షణకు, ప్రజా చైతన్యానికి కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. "అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవ, అన్యాయం సహిస్తే నా గొడవ" అంటూ తన రచనల ద్వారా అన్యాయాలపై గళమెత్తిన ధీశాలి కాళోజీ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాకవి కాళోజి జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విశేషమని అన్నారు.ఆ మహానుభావుడు కలిగించిన స్ఫూర్తిని నేటి తరాలకు అందించాలని, యుద్ధం గెలవాలంటే అయుధాలే అక్కరలేదు, అక్షరాలతో గెలిచే, గెలిపించే వీరులుంటారు, తెలంగాణా యాస, తెలుగు భాషను ఊపిరిగా, తెలుగు అక్షరాన్ని ఖడ్గం గా చేసుకొని పోరాడిన తెలుగు వీరుడని, పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని నినదించిన కాళోజి జీవితం అంతా తెలంగాణ భాషా సాహితీ సేవ దిశగా సాగిందని కొనియాడారు. కాళోజీనీ స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్లు మాడ సంపత్, ఎం. కృష్ణస్వామిలతో పాటు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భాషా సంస్కృతికి పట్టం కట్టిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ..

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**



**నర్సంపేట పీపుల్స్ డైరీ సెప్టెంబర్ 9 :** తెలంగాణ రాష్ట్ర భాషా సంస్కృతికి పట్టం కట్టిన మహనీయుడు ప్రజా కవి పద్మభూషణ్ ప్రముఖ ప్రజా కవి కాళోజి నారాయణ రావుకి జయంతిని పురస్కరించుకుని నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్..

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను రచనలు కవిత్వాల ద్వారా వెలుగులోకి తీసుకొచ్చి మహనీయుడు కాళోజి, ప్రజల భాషలోనే ప్రజల సమస్యలను ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబించిన కాళోజీ,తన కలాన్ని సామాజిక చైతన్యానికి సాధనంగా మలిచారు అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, ప్రజాస్వామ్య విలువలు సామాజిక న్యాయం మానవ హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం, తెలంగాణ భాష కేవలం మన మాట తీరు మాత్రమే కాదు అది మన సంస్కృతి, మన జీవన విధానం మన ఆత్మగౌరవానికి ప్రతీక ఆ భాషకు యాసకు సాహిత్య గౌరవాన్ని తీసుకురావడంలో కాళోజీ పాత్ర ఎంతో విశిష్టమైనది తెలంగాణ భాషా వైభవాన్ని కాపాడుతూ, మన భాష పట్ల గౌరవాన్ని మరింతగా పెంపొందించుకోవాలి కాళోజీ ప్రజా చైతన్య స్ఫూర్తిని ఆయన ఆలోచనా విధానాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు..

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ ఏఈ చంద్రమౌళి, కౌన్సిలర్లు మాదాసి రవి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, పున్నం నరసింహారెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక నిధి పథకం భీమా డబ్బులు అందజేత



**నర్సంపేట పీపుల్స్ డైరీ సెప్టెంబర్ 9 :** నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి గ్రామంలోని గల చంద్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది.కాగా అదే సంఘానికి చెందిన సభ్యుడు బానోతు రాజయ్య ఇటీవల మరణించారు.ఈ నేపద్యంలో మృతిని కుటుంబ సభ్యులు భార్య సారమ్మకు సామూహిక నిధి పథకం నుండి రూ. 70 వేలు,అభయనిధి పథకం నుండి రూ.10 వేలు మొత్తం 80 వేల రూపాయలు బీమా డబ్బులను దుగ్గొండి సమితి అధ్యక్షులు ముదురుకోల నర్సయ్య,సంఘం అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ గౌడ్ పాలకవర్గం సభ్యులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్డేపల్లి మృత్యుంజయుడు, బానోతు రమేష్,భాషబోయిన రాజు, ఉప్పుల రాజు, సల్పాల ప్రభాకర్, పాక రాజయ్య,సయ్యద్ బషీర్, భాషబోయిన చరణ్ రాజ్, మాటేటి కోటిలింగం, భాషబోయిన సుధాకర్, వరంగంటి కృష్ణారెడ్డి, గణకులు ఎడెల్లి మహేందర్ రెడ్డి, మాజీ పాలకవర్గ సభ్యుడు బానోతు సాంబయ్య పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు నిబంధనలు పాటించాలి

**ఎస్సై ఎన్ సంధ్య**

**ఏన్కూరు సెప్టెంబర్ 9 పీపుల్స్ డైరీ :** గణేష్ ఉత్సవాలకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ఎన్ సంధ్య కోరారు. గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వాహకులు ,కమిటీ సభ్యులు, మండపం ప్రాంతం ,నిమజ్జన వాహనాలు తదితర వివరాలను నిర్వాహకులు పోలీసులు సూచించిన ఆన్లైన్ పోర్టల్ లో ముందస్తుగా నమోదు చేసుకోవాలని ఎస్ఐ కోరారు. తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్ లో 2026 గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపుకు సంబంధించిన ఆన్లైన్ అప్లికేషన్ అందుబాటులో ఉందన్నారు. దీని ద్వారా అవసరమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ ,నిమజ్జన మార్గాల ప్రణాళిక ,భద్రతా చర్యలను సమర్థవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, పోలీసులకు సహకరించాలని ఎస్సై సంధ్య కోరారు.



## మాదిగలకు 50 ఏండ్లకే పింఛన్ ఇవ్వాలి

**చిట్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** మాదిగలకు 50 ఏండ్లకే చేయూత పింఛన్లు మంజూరు చేయాలని వారికీ చేయూత మంజూరు చేసి వారిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఎంఎస్పి చిట్యాల మండల అధ్యక్షుడు దొడ్డే శంకర్ మాదిగ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో ఆయన మాట్లాడుతూ మాదిగలు అనాదికాలం నుండి తీవ్రమైన వివక్షతకు గురై సామాజికంగా ఆర్థికంగా వెనకబడి ఉన్నారని నాటి దొరలు పెత్తందారుల పాలనలో ఎక్కువగా మాదిగలు మాత్రమే అణచివేయబడ్డారని గుర్తు చేశారు. దళిత సామాజిక వర్గంలో మెజారిటీ సంఖ్యలో ఉన్న మాదిగలకు ఉద్యోగ రాజకీయ తదితర రంగాల్లో ప్రాముఖ్యత నివ్వాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందరివాడు అని కొందరికి మాత్రమే పరిమితం చేస్తూ కొంత మంది అవగాహన లేని వారు మాట్లాడటం సరైనది కాదు అన్నారు.



# సెప్టెంబర్ 15న హమాలీల రాష్ట్ర సదస్సు

ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) : హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం చేయడంతో పాటు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 15న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న హమాలీల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య, తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు.

బుధవారం ఇల్లందు మండలం పోలారంలో నిర్వహించిన హమాలీ యూనియన్ జిల్లా కార్యవర్గ సమావేశం అనంతరం సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా




వారు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్లు, గోదాములు, రైస్ మిల్లులు, సిమెంట్, ఎరువుల గోదాములు, పరిశ్రమలు, ప్రైవేట్ కంపెనీల్లో వేలాది మంది హమాలీలు ఎలాంటి చట్టబద్ధమైన రక్షణ, హక్కులు లేకుండా పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం అధిక బరువులు మోయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు.

ప్రభుత్వం తక్షణమే స్పందించి హమాలీలకు సమగ్ర చట్టం, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర సదస్సు విజయవంతానికి హమాలీ కార్మికుల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ హమాలీ అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పందిర్లపల్లి వీరన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాసారపు వెంకన్న, ఉపాధ్యక్షులు బోడ మంచ, సహాయ కార్యదర్శి కొప్పుల శ్రీనివాస్, నాయకులు బి. కిషన్, బొర్ర బిక్షం, గడ్డం నాగేష్, చేబోతు రవి తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ సాహిత్యం, సేవలు చిరస్మరణీయం!

## అదనపు కమిషనర్ జోనా

మట్టెవాడ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ): ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా బుధవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో కాళోజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఈసంపల్లి జోనా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కమిషనర్ జోనా మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ సమాజానికి, సాహిత్య రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. తెలంగాణ కోసం నిరంతరం పరితపించిన కాళోజీ తన రచనలు, ఉద్యమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని అన్నారు.

సామాజిక స్పృహ, మానవీయ విలువలు, ప్రజాస్వామ్య భావాలను తన సాహిత్యం ద్వారా చాటిన కాళోజీ నేటి తరానికి స్ఫూర్తిదాయకుడని అన్నారు. ప్రజల సమస్యలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, అన్యాయాన్ని ప్రశ్నించిన కాళోజీ సాహిత్యం ఎప్పటికీ సజీవంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, అకౌంట్స్ అధికారి శివలింగం, సీహెచ్ఓ లక్ష్మారెడ్డి, ఎస్ఈ రాజ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, ఎంహెచ్ఓ డా. రాజేష్, హెచ్ ఓ ప్రశాంత్, ఈఈలు సంతోష్ బాబు, రవి కుమార్, సంజయ్ కుమార్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

మట్టెవాడ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ): తెలంగాణ సమాజానికి, తెలంగాణ మాండలికానికి కాళోజీ ఒక గొప్ప దార్శనిక, బహుభాషా వేత్తగా ప్రసిద్ధుడని వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ అన్నారు. బుధవారం ఇంటర్ విద్య కార్యాలయంలో కాళోజీ జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత కాళోజీ చిత్రపటానికి పూలమాలతో, దీప ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ కాలోజీ బహుభాషావేత్త అని చిన్నతనం నుండే తెలుగు చదివినప్పటికీ, మరాఠీ, కన్నడ, హిందీ, ఉర్దూ భాషలలో కూడా కవితలు రాశారన్నారు. కాళోజీ రచనలు తెలంగాణ సమాజానికి ప్రేరణాదాయకం అని అన్నారు. "పుట్టుక నీది, చావు నీది, బ్రతుకంగా దేశానిది" అనే మాట ఆయన దేశభక్తికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిడెడ్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు భుజేందర్ రెడ్డి, సాజిత్, జనార్ధన్, కొమురారెడ్డి, కార్యాలయ సిబ్బంది శేఖర్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు సఖి సేవలపై అవగాహన

మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 9 ( పీపుల్స్ డైరీ ) : మండలంలోని రంగాపూర్ గ్రామంలో పొక్సో, బాల్య వివాహాలు, పోషణ, సఖి సేవలపై అంగన్వాడి సూపర్వైజర్ అరుణాదేవి ఆధ్వర్యంలో. జిల్లా సంక్షేమ శాఖ ద్వార బాలురు, బాలికలు, మహిళలు చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్య, భద్రతపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ. మహిళలు, బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు చిన్ననాటి నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1098 హెల్ప్ లైన్ గురించి, బాల్య వివాహాల నివారణ, మత్తు పదార్థాల కి వ్యతిరేకంగా అవగాహన కల్పించారు సఖి కేంద్రం అడ్మిన్ గాయత్రి మాట్లాడుతూ. సఖి సేవల గురించి, 181 హెల్ప్ లైన్ నెంబర్ గురించి మహిళలకు ప్రభుత్వం అందించే సేవల గురించి, వరకట్న, గృహహింస, బాధిత మహిళల కోసం సఖి కేంద్రం ద్వారా సేవలు అందిస్తుందని 5 రోజుల పాటు ఉచితంగా సఖి లో సేవలు అందిస్తామని తెలిపారు. వైద్య సహాయం, న్యాయ సహాయం,ఉచిత వసతి, కౌన్సిలింగ్, పోలీస్ సహాయం అందిస్తాం అని తెలియచేశారు. జెండర్ స్పెషలిస్ట్ మమత అంగన్‌వాడీ కేంద్రాలు పోషకాహారం అందించే కేంద్రాలుగా మాత్రమే కాకుండా బాలికల ఆరోగ్యం, హక్కులు, విద్య, భద్రత సాధికారతకు మార్గదర్శక కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు. మిషన్ కోఆర్డినేటర్ క్రిష్ణ చట్టం ముందు అందరం సమానమే అని బాల్య వివాహాల శిక్షలు, పొక్సో చట్టం, వయోవృద్ధుల చట్టం గురించి 14567 గురించి తెలియచేసారు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అంగన్‌వాడీ సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రతతో పాటు బాల్యవివాహాల నివారణకు గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ధనలక్ష్మి, శ్రీవాణి, అశ్విని, కృష్ణవేణి, రాధ, విద్యార్థులు, గర్భిణీలు, బాలింతలు బాలికలు పాల్గొన్నారు.



# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

## వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కార్యదర్శి కందుకూరి పూజ

పీపుల్స్‌డైరీ-వరంగల్ : మొగిలిచెర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కందుకూరి పూజ విద్యార్థులకు "మాదకద్రవ్యాల అవగాహన-ఆరోగ్యం, అనారోగ్యం" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ, "గంజాయి లేని సమాజాన్ని సిద్ధం చేయాలని గౌరవ సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి, న్యాయ సేవాధికార సంస్థలు విస్తృతంగా సదస్సులు నిర్వహించి, యువతను చైతన్య పరుస్తున్నాయి అని తెలిపారు. యువత మత్తు పదార్థాలకు అలవాటు పడ్డట్లయితే సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని తెలిపారు. డ్రగ్స్‌కు అలవాటు పడటం వల్ల చదువుపై ఆసక్తి తగ్గడం, కుటుంబ సంబంధాల్లో సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, సామాజికంగా అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు.

మాదకద్రవ్యాల వినియోగానికి దారితీసే చెడు స్నేహాలు, చెడు అలవాట్లు, ఒత్తిడి, ఆసక్తి కోసం ప్రయోగించడం వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలని ఆమె సూచించారు. సోషల్ మీడియా, ఇంటర్నెట్ ద్వారా వచ్చే మాదకద్రవ్యాలకు సంబంధించిన ప్రలోభాలకు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం సరదాగా మొదలయ్యి, క్రమంగా వ్యసనంలా మారి, చివరకు జీవితాన్ని నాశనం చేస్తుంది అని తెలిపారు. స్కూళ్లు, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు గానీ, సంబంధిత అధికారులకి గానీ, న్యాయ సేవాధికార సంస్థలకు (15100) సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, భోజనం నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలు మరియు విద్యార్థులకు సక్రమంగా పంపిణీ జరుగుతున్న తీరును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భైరి విజయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# కెమిస్ట్రీలో విజయ్ కుమార్ కు డాక్టరేట్ ప్రధానం



పీపుల్స్‌డైరీ-హనుమకొండ : యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం పరిశోధకులు అల్లం విజయ్ కుమార్ డాక్టరేట్ సాధించారు. బుధవారం విజయ్ కుమార్ కు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం జరిగినట్లు కాకతీయ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విజయ్ కుమార్ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ కి చెందిన ప్రొఫెసర్ జి. బ్రహ్మేశ్వరి పర్యవేక్షణలో 'సింథసిస్ ఆఫ్ స్మాల్ హైబ్రిడ్ మాలిక్యూల్స్ ఫ్రమ్ లాసోన్ ఫర్ ఆంటీ క్యాన్సర్ ఎవల్యూవేషన్,'అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెర్బ్ ప్రాజెక్ట్ పై అల్లం విజయ్ కుమార్ పరిశోధనలు చేశారు. ప్రఖ్యాత అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలు ప్రచురించారు. ఈ సందర్భంగా విజయకుమార్ కు డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ కి చెందిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ అభినందనలు తెలియజేశారు. హనుమకొండ, పరకాల, మలకపేట గ్రామానికి చెందిన విజయ్ కుమార్ చిన్నతనం నుంచి పరిశోధన పట్ల మక్కువతో కష్టపడి డాక్టరేట్ సాధించారు.

# నాలుగో బెటాలియన్ ఆవరణలో ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి



పీపుల్స్‌డైరీ-మామునూరు : మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఈ. వీరన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నిజాం నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో రచయితగా ప్రఖ్యాతి గావించాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో కాళోజీ దిట్ట అని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ జె.రాజేందర్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు శ్రీకాంత్,రాకేష్ గౌడ్, సురేందర్, సంపత్,వేణు,గోపి,రాజశేఖర్, శ్రీనివాస్,ప్రవీణ్,రాజేష్ మరియు బెటాలియన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోచమ్మ తల్లికి గుండు సుధారాణి ప్రత్యేక పూజలు

మట్టెవాడ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ): వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయాన్ని బుధవారం కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) చైర్ పర్సన్, నగర మాజీ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లిని దర్శించుకొని బోనం సమర్పించిన సుధారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట గుండు పూర్ణచందర్, ఆకారపు మోహన్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్లను అర్హులైన వారికి ఇవ్వాలి!

## శాసనమండలిలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య



మట్టెవాడ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ): వరంగల్ దేశాయిపేటలో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను బీపీఎల్ కింద అర్హత కలిగిన వరంగల్ తూర్పు జర్నలిస్టులకు కేటాయించాలని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య శాసనమండలిలో ప్రస్తావించారు. దేశాయిపేటలో జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికే సిద్ధంగా ఉన్నప్పటికీ, అర్హులైన జర్నలిస్టులకు అందకపోవడం పట్ల ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. బీపీఎల్ పరిధిలోని అర్హులైన జర్నలిస్టులను గుర్తించి ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకోవాలని బస్వరాజు కోరారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి నివాస సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్య సభలో కోరారు.

# ఘనంగా తెలంగాణ బాషా దినోత్సవం



మొగులపల్లి సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) : మండలంలోని మోట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాష దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కాళోజి నారాయణ రావు జీవిత చరిత్ర గురించి, అతని రచనల గురించి ఉపన్యాసాలు, పద్యాలు, పొడుపు కథలు చెప్పారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయురాలు తిరునహరి శోభారాణి విద్యార్థులకు ఒక నిమిషం తెలుగులో మాట్లాడటం అనే పోటీ నిర్వహించారు. ఉపాధ్యాయులకు కూడా ఈ పోటీ నిర్వహించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మిరుపురి స్వరూప కూడా ఒక నిమిషం తెలుగులో మాట్లాడి బహుమతి పొందడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, లింగాల కుమార స్వామి, గ్రామ సర్పంచ్ నరహరి వెంకట రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప ఉపాధ్యాయులు నరసింహ స్వామి, సంపత్ కుమార్, వీరయ్య, ఉమారాణి, కే రవీందర్, గ్లోరీరాణి, శకుంతల, శోభారాణి, ఎన్ రవీందర్, కవిత, సందీప్, ఎన్సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

# నర్సయ్య కుటుంబానికి పరామర్శ



చిట్యాల, సెప్టెంబర్ 9(పీపుల్స్ డైరీ) : చిట్యాల మండల కేంద్రం రామ్ నగర్ కాలనీ కి చెందిన కట్కూరి నర్సయ్య ఇటీవల మృతి చెందారు. భాధిత కుటుంబాన్ని రామ్ నగర్ కాలనీ వాసులు మంగళవారం సాయంత్రం పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ కాలనీ 12వ వార్డ్ సభ్యులు శనిగరపు మొగిలి అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆరేపల్లి నరసింహారాములు శీలపాక రాజు సరిగోమ్ముల రాజేందర్ కుమ్మరి మహేందర్ పోచారపు లక్ష్మి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లాస్థాయి యోగా పోటీలు




వరంగల్ సెప్టెంబర్ 9 (పీపుల్స్‌డైరీ) : వరంగల్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ విభాగాలలో యోగాసనా పోటీలు బుధవారం ఉదయం 8 గంటలకు ఓ సిటీ స్టేడియంలో జరిగాయి. జిల్లాస్థాయి యోగ పోటీలు ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే చంద్రశేఖర్ ఆర్య, విచ్చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగ అనేది జీవితంలో నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని క్రీడాకారులు ఉద్దేశించి వారు యోగ వలన మంచి ఆరోగ్యం అభివృద్ధి దశలో ముందుంటారని వారు తెలిపారు ఈ పోటీలలో యోగ క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పోటీలు నిర్వహించడం జరిగినది. అనంతరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు బొలిశెట్టి కమలాకర్ హాజరై గెలుపొందిన యోగా క్రీడాకారులకు సర్టిఫికెట్స్ మెడల్స్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాకాల కృష్ణవేణి రవీందర్ ఉపాధ్యక్షులు మండల నరసింహ రాములు కోశాధికారి సాంబశివరావు కోట రజిత జ్యోతి తీగల శ్రీనివాస్ ఎండి పాషా అభినవ్ నేతాజీ మౌనిక హనుమకొండ జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి కమల కిషన్ ఉపాధ్యక్షులు కుండే కిరణ్ యోగా క్రీడాకారులు తదితరులు హాజరయ్యారు.



# పంటల నమోదు సర్వేను సద్వినియోగం చేసుకోవాలి



**చిట్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** 2026–27 వానాకాలం సీజన్ పంటల నమోదు సర్వే ప్రారంభం కావడం జరిగిందని పంటల నమోదు ప్రక్రియకు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక వాలంటీర్ ను వ్యవసాయ శాఖ ద్వారా నియమించడం జరిగిందని రైతులు పంటల నమోదు సర్వేను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి చిర్ర సన్నీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం మాట్లాడుతూ సంబంధిత రెవెన్యూ గ్రామానికి చెందిన వాలంటీర్ ఆయా గ్రామానికి చెందిన మొత్తం రైతుల యొక్క పంట పొలాలకు వద్దకు వెళ్లి సందర్శించి రైతు వేసిన పంట యొక్క వివరాలను ఫోటో క్యాప్చర్ చేసి ఆన్లైన్ లో నమోదు చేస్తారని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా నమోదు చేసిన పంటల వివరాల ఆధారంగానే ప్రభుత్వం రైతుల వద్ద నుండి ప్రత్తి వరి మరియు మిగతా పంటల కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. మీ గ్రామానికి సంబంధించిన వాలంటీర్ పంటల సర్వే కి వచ్చినప్పుడు రైతులు వారికి సహకరించి మీ యొక్క పంట సాగు వివరాలను నమోదు చేయించుకొని మార్కెటింగ్ పంట విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. మండలంలో రెవెన్యూ గ్రామాల వారీగా వాలంటీర్ లు ఉన్నారని ఆమె తెలిపారు. చిట్యాల శివార్ శనిగరపు మహేష్ ఫోన్ నెంబర్ 9701216793, కైలాపూర్ శివార్ సుంచు సతీష్ ఫోన్ నెంబర్ 86866 99234, నవాబుపేట శివార్ మోత్కురి విజయ్ 9704113881, తిరుమలాపూర్ శివార్ గోపగాని విజయకాంత్ 9573346423 లు పంటల నమోదు చేస్తారు అని ఆమె తెలిపారు.

# అనాథ మహిళ మృతదేహానికి ఖననం

## మానవత్వం చాటుకున్న పోలీసులు



**చెన్నూర్ సెప్టెంబర్ 9(పీపుల్స్ డైరీ)** మతిస్థిమితం లేని ఒక అనాథ మహిళ మృతదే హానికి అంత్యక్రియలు నిర్వ హించి చెన్నూర్ పోలీసులు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఈ నెల 7వ తేదీ రాత్రి చెన్నూర్ బస్ స్టాండ్ సమీపంలో సుమారు 40 సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తుతెలియని అనాథ మహిళ అనారోగ్యంతో మృతిచెందింది. సమాచారం అందుకున్న చెన్నూర్ పట్టణ సీఐ, స్థానిక అంబులెన్స్ మరియు పోలీస్ సిబ్బంది సహాయంతో మృతదేహాన్ని రాత్రికి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. అనంతరం మరుసటి రోజు పంచనామా పూర్తి చేసి, మున్సిపల్ సిబ్బందితో పాటు పోలీస్ సిబ్బంది శంకర్, బీమేష్, సాయి, రాజయ్యల సహకారంతో గోదావరి తీరంలో శవానికి ఖననం జరిపించారు. ఈ సందర్భంగా దహన సంస్కారాలకు సహకరించిన మున్సిపల్, అంబులెన్స్ మరియు పోలీస్ సిబ్బందిని చెన్నూర్ సీఐ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజా సేవలో, సహాయక కార్యక్రమాలు చేపట్టడంలో చెన్నూర్ పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన పేర్కొన్నారు.

# పూలే విగ్రహం వద్ద మిల్లర్ల ఆందోళన

## సమస్యలు పరిష్కరించాలని వినతి



**కేసముద్రం సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరి )** మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కేసముద్రం పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహం వద్ద మంగళవారం మిల్లర్లు ఆందోళన చేపట్టారు.

ముందుగా మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మిల్లర్లు, తమ సమస్యలను తెలియజేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి సంబంధిత అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు, కస్టమ్ మిల్లింగ్, రవాణా, హమాలీ ఛార్జీలు, పాత బకాయిలు తదితర అంశాల్లో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలపై సానుకూలంగా స్పందించడం లేదని, దీంతో మిల్లింగ్ నిర్వహణ భారంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మిల్లర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిల్లర్లు, వారి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నోటీసులు అందుకున్న ఓటర్లు ఆధార్‌తో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి



**కరకగూడెం, సెప్టెంబర్ 09(పీపుల్స్ డైరీ)** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న సర్ కార్యక్రమంలో భాగంగా నేడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కరకగూడెం మండలంలోని 34వ బూత్ పరిధిలో నోటీసులు జారీ చేసిన ఓటర్ల ఆధారాల పరిశీలనకు సంబంధించి ఏఈఆర్ఓ , విచారణ అధికారి శ్రీ వట్టం కాంతయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన హియరింగ్ గ్రామ సభలో పాల్గొన్న కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నోటీసులు అందుకున్న ఓటర్లు ఆధార్ కార్డుతో పాటు సూచించిన 11 రకాల ధ్రువీకరణ పత్రాల్లో తమకు వర్తించే ఆధారాలను అధికారుల ముందు సమర్పించి విచారణ ప్రక్రియకు సహకరించాలని కోరారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారులు, బిఎల్ఓ లు క్లుప్తంగా మరియు స్పష్టంగా వివరించాలని, ఓటర్లు కూడా తమ ఆధారాలను సకాలంలో సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకునే విధంగా అవసరమైన ఆధారాలను సమర్పించి, ఎన్నికల అధికారులు నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం సర్పంచ్ పోలేబోయిన సుజాత, బిఎల్ఓ లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఏ.వాణి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యాటక అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించగా, కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్ లతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి 142 పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళిక, ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహించడం, ప్రభుత్వ భూములతో ల్యాండ్ బ్యాంక్ గుర్తింపు, పీపీపీ విధానంలో పర్యాటక ప్రాజెక్టులు, మూడు సంవత్సరాల జిల్లా పర్యాటక కార్యాచరణ ప్రణాళిక, జ్ఞాన భారతం మిషన్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ... పర్యాటక ప్రాంతాల్లో సందర్శకులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడంతో పాటు, పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన వీకెండ్ గేట్‌వే పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలు, మౌళిక వసతులు, రహదారులు, త్రాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, సమాచార కేంద్రాలు, తదితర సౌకర్యాలను కల్పించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. యువతను పర్యాటక రంగంతో అనుసంధానం చేసేందుకు యూత్ టూరిజం క్లబ్‌లను ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాకు ప్రత్యేకమైన పర్యాటక గుర్తింపు, బ్రాండింగ్‌ను అభివృద్ధి చేసి, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. జిల్లాలో గుర్తించిన పర్యాటక ప్రాంతాల అభివృద్ధి కోసం శాఖల మధ్య సమన్వయం పెంచాలని, ప్రతి అంశంపై స్పష్టమైన బాధ్యతలు అప్పగించి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమీక్షలో జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకు నిరంతర పోరాటం

## జిల్లా అధ్యక్షులు సుభాకర్ రెడ్డి






**చిట్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** పిఆర్టియు టిఎస్ చిట్యాల మండల శాఖ సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక మోడల్ స్కూల్‌లో మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు రేగూరి సుబాకర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ లు హాజరయ్యారు. మండల ప్రధాన కార్యదర్శి సూధం సాంబమూర్తి గత రెండు సంవత్సరాలుగా మండల శాఖ చేపట్టిన కార్యక్రమాలు సాధించిన సమస్యల పరిష్కారాలు జిల్లా మరియు రాష్ట్ర శాఖలకు చేసిన ప్రాతినిధ్యాలు ఇంకా సాధించాల్సిన సమస్యలతో కూడిన నివేదికను సభ్యుల ముందుంచారు. అనంతరం నాయకులు కార్యకర్తలు మరియు సభ్యుల సమక్షంలో నివేదికను ఆమోదించారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యతను పిఆర్టియు టిఎస్ తీసుకుంటుందని జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను విడుదల చేయడంతో పాటు 50 శాతం ఫిట్‌మెంట్‌కు తగ్గకుండా పీఆర్సీని అమలు చేసే వరకు సంఘం ముందుండి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ మెమోలు 57, 58 ప్రకారం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కొమురవెల్లి సత్యనారాయణ కేదారి సత్యం బ్రదర్స్ ఆశీస్సులతో 23 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమానికి విశిష్ట అతిథిగా చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి హాజరయ్యారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల హక్కులు విధుల కోసం చేస్తున్న ఉపాధ్యాయుల కృషిని ఆయన అభినందించారు.

మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ఝాన్సీ రాణి గెజిటెడ్ హెడ్‌మాస్టర్ వాసంతి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు నాయకులు మరియు ఉపాధ్యాయులు చిట్యాల మండల శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కృషిని కొనియాడుతూ మండల శాఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ మండల జిల్లా బాధ్యులు ఉపాధ్యాయులు కార్యకర్తలు సభ్యులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవయుగ వైతాళికుడు ప్రజాకవి కాళోజి నారాయణరావు



పీపుల్స్‌డైరీ–హనుమకొండ : కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని బుధవారం హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల (హనుమకొండ–4) లో తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాళోజి జయంతి మరియు తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కాళోజి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ సీమ మాట్లాడుతూ... కాళోజి నారాయణరావు తెలంగాణ యాస, భాష కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అంటూ చాటి చెప్పిన మహానుభావుడు కాళోజి. తెలంగాణ భాష యాస కోసం ఎంతగానో కృషి చేసి ఎన్నో రచనలు చేశారు. మనం ఎన్ని భాషలు నేర్చుకున్న మన మాతృభాష తెలుగు భాషను మర్చిపోవద్దని ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఇలాంటి గొప్ప కవులను మనం స్మరించుకొని వారి పోరాట త్యాగాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూలు చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, ఏ.జి.ఎం మనోహర్, ప్రిన్సిపాల్ సీమ , ఇన్చార్జి నాగార్జున, ప్రైమరీ ఇన్చార్జి అనిత , తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, వెంకన్న, రక్షిత, శ్రీమతి తదితరులు పాల్గొన్నారు.

# కూలీల సమస్య విఫలం.. అధికారులకు వినతి

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ):** మండలంలోని పోతుగల్ గ్రామంలో ఇసుక కూలీల సమస్య గ్రామసభలో విఫలం కావడంతో. గ్రామం నుండి ఇసుక రవాణాను నిలిపివేస్తున్నట్లు గ్రామసభలు తీర్మానం చేసి మొగుళ్ళపల్లి తాహసిల్దార్ జాలి సునీత, ఎస్సై ముప్పు సురేష్ కు పోతుగల్ గ్రామ సర్పంచ్ ఎలిగేటి తిరుపతి, గ్రామ పాలకవర్గం వినతి పత్రం అందజేశారు. పోతుగల్ గ్రామంలో కూలీల మధ్య గత వారం రోజుల నుండి వివాదాలు తలెత్తి రోడ్డుపై ధర్నా చేసేస్థాయికి వెళ్ళింది. మంగళవారం గ్రామ సర్పంచ్. ఎలిగేటి తిరుపతి, మొగుళ్ళపల్లి ఎస్ ఐ. ముప్పు సురేష్ కూలీలందరు గ్రామసభ ద్వారా సమస్య పరష్కరించుకోవాలని సూచించాగా. బుధవారం గ్రామంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గం గ్రామసభ నిర్వహించి కూలీలందరూ ఐక్యంగా పనిచేసుకోవాలని నచ్చజేప్పె ప్రయత్నం చేయగా ఇరు వర్గాల కూలీలు వినక పోవడంతో గ్రామ సర్పంచ్ కూలీల సమస్య సద్దుమనిగే వరకు తాత్కాలికంగా గ్రామంలోని చలివాగు నుండి ఇసుక రవాణాను నిలిపి వేస్తున్నట్లు గ్రామసభలో తీర్మానం చేసి వినతి పత్రాన్ని తాసిల్దార్ కు ఎస్ఐకి అందజేశారు.



# కాళోజీ సేవలు అనన్యసామాన్యం

- కాళోజీ ఆశయాలను కొనసాగించాలి
- కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్
- ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**గణపురం, సెప్టెంబర్ 09 (పీపుల్స్ డైరీ):** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కేటీపీపీ) ప్రాంగణంలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీ శ్రీప్రకాష్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో, మాతృభాష పరిరక్షణలో కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. "అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్షల మెదళ్లకు కదలిక" అనే కాళోజీ మాటలు సమాజంలో చైతన్యాన్ని నింపాయని పేర్కొన్నారు. తెలంగాణ యాస, భాషకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. సంస్థ అభివృద్ధితో పాటు ప్రాంతీయ సంస్కృతి, భాషా వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కేటీపీపీ అధికారులు, ఇంజనీర్లు, ఓఅండ్ఎం స్టాఫ్, ఆర్టిసన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని కాళోజీకి నివాళులర్పించారు.



# ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు

గోవిందరావుపేట, సెప్టెంబర్9( పీపుల్స్ డైరీ ) మండల పరిధి చల్వాయి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రత్యేక అధికారిణి మడి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధ్యాయినులు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎస్.ఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూతెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు, సమాజంలో ప్రజా చైతన్యానికి కాళోజీ చేసిన కృషి అమోఘమని కొనియాడారు. ఆయన ఆశయాలను, తెలంగాణ భాష పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థినిలనుల కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు, సిబ్బంది పాల్గొన్నారు.



పీపుల్స్ డైరీ

వరంగల్

గురువారం, 10 సెప్టెంబర్ 2026

సంపుటి : 18, సంచిక : 177




## 22వ వార్డులో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

### ఇంటింటికి మొక్కలు పంపిణీ



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** 22వ వార్డు నందు బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ , కౌన్సిలర్ మాట్లాడుతూ, నేడు పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, భగభగ మండుతున్న ఎండల నుండి మనల్ని కాపాడేది చెట్లే అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలు నాటి వాటిని బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. వనాలు ఉంటేనే వర్షాలు కురుస్తాయని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. చెట్లు కార్బన్ డై ఆక్సైడ్ ను గ్రహించి, మనకు ప్రాణవాయువు అయిన ఆక్సిజన్ ను అందిస్తాయని, అందుకే మొక్కలు నాటడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు. వార్డును పచ్చదనంతో నింపేందుకు మున్సిపాలిటీ తరపున అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వార్డులోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆలేటి చిన్ని, ఆర్.పి. మమత, టి.ఎం.సి. నాగయ్య, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, శానిటేషన్ కార్మికులు రేసు సాయి, రాపర్తి భాగ్యమ్మ తో పాటు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కేసముద్రం డిగ్రీ కళాశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు





కేసముద్రం సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరి ) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జి. రమేష్ నాయక్ అధ్యక్షత వహించారు. ముందుగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు అధ్యాపకులు సోమ ప్రవీణ్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జీవితం, ఆయన సాహిత్య సేవలు, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్ర గురించి వివరించారు. కాళోజీ కేవలం కవి మాత్రమే కాదని, ప్రజల గుండెల్లో నిలిచిపోయిన ప్రజాకవి అని కొనియాడారు. నా గొడవే నా గొడవ అంటూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడిన యోధుడు కాళోజీ అని, ఆయన రచనల్లో సామాజిక చైతన్యం, మానవతా విలువలు, ప్రజల కష్టాల పట్ల నిబద్ధత కనిపిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. నేటి యువత కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు కాళోజీ రచించిన పద్యాలు, కవితలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మైసయ్య, అధ్యాపకులు రాజు, రవి, షేక్ సలీం, ప్రసాద్, నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాకారులకు అండగా డప్పుల అందజేత




**గణపురం, సెప్టెంబర్ 09 (పీపుల్స్ డైరీ):** సంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు కళాకారులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో కళాకారులకు డప్పులను పంపిణీ చేశారు. గణపురం మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో కీర్తిశేషులు ఒద్దుల లక్ష్మి, పెద్దరాజి రెడ్డిల జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో డప్పు కళాకారులకు 12 డప్పులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో డప్పు కళాకారులు తమ కళ ద్వారా సంప్రదాయాలను పరిరక్షిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. కీర్తిశేషుల జ్ఞాపకార్థం కళాకారులను ప్రోత్సహించేందుకు డప్పులను అందజేసినట్లు తెలిపారు. డప్పు కళకు మరింత ప్రోత్సాహం అందించి భావితరాలకు ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి, వార్డ్ మెంబర్ జన్ను శరత్, మామిడాల విజయ్, డప్పు కళాకారులు మొగిలి, సది, పోసాలు, ఐలయ్య, బండారి సారయ్య, సమ్మయ్య, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో నేడే జనసేన ఆత్మీయ సమావేశం




**చెన్నూరు సెప్టెంబర్ 09(పీపుల్స్ డైరీ) :** పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో భారీ ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా చెన్నూర్ ప్రెస్ క్లబ్‌లో జనసేన యువజన విభాగం రాష్ట్ర నాయకుడు సిద్దూ ఆధ్వర్యంలో చలో మంచిర్యాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్, నాయకుడు జీవన్ వడ్లకొండ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన వారికి ఈ సమావేశంలో సన్మానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాలు, నవీన్ కుమార్, పొన్నం సాయి, ఆడేటి సాయి, సాయి కిరణ్, ప్రసాద్, అప్పల తిరుపతి, రాజు, కృష్ణ, రఘు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## యూటర్న్ వద్ద డీసీఎం-లారీ ఢీ



**గోవిందరావుపేట, సెప్టెంబర్ 9( పీపుల్స్ డైరీ)** మండల కేంద్రంలోని లారీ ఆఫీస్ సమీపంలోని యూటర్న్ వద్ద లారీ డీసీఎం ఢి డ్రైవర్ కు తీవ్ర గాయాలు, హనుమకొండ నుండి పసర వైపు వెళ్తున్న డీసీఎం గోవిందరావుపేట గ్రామంలోని లారీ ఆఫీస్ యూటర్న్ వద్ద, . డీసీఎం, లారీ ఢీకొని , డీసీఎం డ్రైవర్ కు తీవ్ర గాయాలు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం లారీ ఆఫీస్ లోకి లారీవెళుతుండగా యూటర్న్ సమీపంలో , లారీ క్రాస్ చేసుకుని, లారీ ఆఫీస్ కి వెళ్లే క్రమంలో, డీసీఎం వాహనాన్ని ఢీకొనడంతో , డీసీఎం వాహనం ఢీకొనడంతో , డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి, సంఘటన స్థలాన్ని పసర తాజుద్దీన్ సంఘటన స్థలాన్ని సందర్శించి, ఢీకొన్న వాహనాలను, పక్కకు జరిపించి వాహనాల రాకపోకలు స్తంభించకుండా ఢీకొన్న వాళ్ళను పక్కకు జరిపించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కేసీఆర్‌పై 'మరణ' వ్యాఖ్యలు... షాద్‌నగర్ ఎమ్మెల్యే తీరుపై బీఆర్ఎస్ భగ్గు

- హాని చేయడానికి ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణ
- ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- కేసీఆర్ భద్రతను తక్షణమే సమీక్షించాలని కోరిన ఖమ్మం బీఆర్ఎస్ నేతలు




**ఖమ్మం, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయని బీఆర్ఎస్ ఖమ్మం నాయకులు అన్నారు. కేసీఆర్ మరణాన్ని కోరేలా, ఆయనకు హాని కలిగించే విధంగా ప్రేరేపించే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరకరమని మండిపడ్డారు. సెప్టెంబర్ 8న ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా, ఆర్ టివి లో ప్రసారం ద్వారా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయని తెలిపారు. రాజకీయ ప్రత్యర్థిపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, హింసకు దారితీసేలా వ్యాఖ్యలు చేయడం మాత్రం తీవ్రంగా పరిగణించాల్సిన అంశమని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం మౌనం వహించకూడదని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఒక ప్రజాప్రతినిధి చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలకు, అనుచరుల మధ్య ఘర్షణలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఎమ్మెల్యే శంకరయ్య చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై సమగ్ర దర్యాప్తు జరిపి, భారతీయ న్యాయ సంహితలోని నిబంధనల మేరకు కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వ్యాఖ్యల వెనుక ఉద్దేశం ఏమిటి, వాటి వల్ల ఎలాంటి పరిణామాలకు అవకాశం ఉందన్న అంశాలపైనా దర్యాప్తు చేయాలని కోరారు. ఈ వ్యవహారంలో మరెవరైనా ప్రోత్సహించినా, సహకరించినా వారి పాత్రను కూడా విచారించాలని అన్నారు. ఈ వ్యాఖ్యల నిపథ్యంలో కేసీఆర్ భద్రతను ప్రభుత్వం తక్షణమే సమీక్షించాలని బీఆర్ఎస్ ఖమ్మం నాయకులు డిమాండ్ చేశారు. ఆయనకు ఎలాంటి హాని జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలకు ఒక పరిమితి ఉండాలని, ఆ పరిమితి దాటితే ప్రభుత్వం చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, మాజీ కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, దండ జ్యోతి రెడ్డి అయ్యప్ప రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, దేవభక్తుని కిషోర్ బాబు, కొనకంచి ప్రసాద్, కోలేటి రాధాకృష్ణ, జాబిశెట్టి శ్రీనివాసరావు, చిలకల వెంకట నరసయ్య, పొదిలి నాగరాజు, యాకూబ్ పాషా, మారగాని సుదర్శన్, వంగవీటి శ్రీనివాసరావు, చల్లగుండ్ల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## టెట్‌లో మాస్ కాపీయింగ్‌పై సమగ్ర విచారణ జరపాలి

- అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ?
- వరంగల్ జిల్లా ప్రవేట్ టీచర్స్ యూనియన్ అధికార ప్రతినిధి సింగనబోయిన శ్రీశైలం



**నర్సంపేట పీపుల్స్ డైరీ సెప్టెంబర్ 9 :** విద్యా ప్రమాణాలను మెరుగుపరచి, విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు నిర్వహించే టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని వరంగల్ జిల్లా ప్రైవేట్ టీచర్స్ యూనియన్ అధికార ప్రతినిధి, సామాజిక విశ్లేషకులు సింగనబోయిన శ్రీశైలం అన్నారు. దుగ్గొండి మండలం లోని గిర్నిబావిలో మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ మంగళవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో టెట్ పరీక్ష సందర్భంగా 10 మంది అభ్యర్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్ప డినట్లు వెలుగులోకి వచ్చిన ఘటన తీవ్రంగా ఖండించాల్సిన విషయమని ఆయన పేర్కొన్నారు, ఉపాధ్యాయ వృత్తిలోకి ప్రవేశించేందుకు నిర్వహిం చే అర్హత పరీక్షలోనే అక్రమాలకు పాల్పడటం విద్యా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు,

టెట్‌లో అక్రమ మార్గాల్లో అర్హత సాధించే వ్యక్తులు భవిష్యత్‌లో ఉపాధ్యాయులుగా మారితే, ఎంతో మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉందని శ్రీశైలం ఆందోళన వ్యక్తం చేశారు, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి నడవడికను నేర్పి వారిని భవిష్యత్‌లో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులే పరీక్షల్లో అక్రమాలకు పాల్పడటం బాధాకరమన్నారు, ఈ ఘటనపై కేవలం మాస్ కాపీయింగ్‌కు పాల్పడిన అభ్యర్థులపైనే కాకుండా, వారికి సహకరించిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా? ఈ అక్రమ వ్యవహారం వెనుక ఎవరి ప్రమేయం ఉంది? అనే కోణాల్లోనూ సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఘటనపై సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులెవరైనా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని సింగనబోయిన శ్రీశైలం కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవోపా కాకతీయ సన్మానం



**మట్టెవాడ, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ):** అవోపా కాకతీయ వరంగల్ వారి ఆధ్వర్యంలో దేశాయిపేట లోని షణ్ముఖ బ్యాంకెట్ హాలులో ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. అవోపా అధ్యక్షులు మిత్తింటి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు శిరుప అనిల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవం ఉందని భావి భారత పౌరులను తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకు మాత్రమే ఉందని ఉపాధ్యాయుల రుణాన్ని మనం తీర్చలేమన్నారు. 12 మంది సన్మాన గ్రహీతలకు అభినందనలు తెలియచేశారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన అవోపా కాకతీయ వరంగల్ వారిని అనిల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, అవోపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ గుండా రవీందర్, ఆవోపా ప్రధాన కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ సెక్రెటరీ పాల సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు తాళ్ళపల్లి వాసుదేవులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంచాల విజయ్, ఉపాధ్యక్షులు గాదె వాసుదేవ్, దివ్వెల పూర్ణచందర్, సుద్దాల రమేష్, జూలూరి వినయ్, బజ్జూరి మహేంద్రనాథ్, బోనగిరి రాజన్న, సన్మాన గ్రహీతలు వారి బంధుమిత్రులు, ఆవోపా కాకతీయ వరంగల్ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**చిట్యాల, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించే లక్ష్యంతో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి సీసీ కెమెరాల పనితీరు స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మరింత నాణ్యమైన పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## వివేకవర్ధిని హైస్కూల్‌లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**ప్రజాకవి కాళోజీకి నివాళులు**



కేసముద్రం సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరి ) మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రయాకాంతం గౌడ్ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ భాష, సంస్కృతి, సాహిత్య పరిరక్షణకు కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ప్రజల భావాలను, ఆకాంక్షలను తన రచనల ద్వారా ప్రపంచానికి చాటిన మహనీయుడు కాళోజీ అని, తెలంగాణ ఉద్యమానికి ఆయన రచనలు ఎంతో స్ఫూర్తిదా యకంగా నిలిచాయని పేర్కొన్నారు. విద్యా ర్థులు కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మాతృభాషను ప్రేమించి, గౌరవించాలని సూచించారు. తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు వీరబోయిన సుమన్ మాట్లాడుతూ తెలంగాణ భాష విశిష్టత, మాధుర్యం, సాంస్కృతిక వైభవం గురించి విద్యార్థులకు వివరించారు. మాతృ భాషను కాపాడుకో వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాళోజీ సాహిత్య ప్రస్థానం నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయమని అన్నారు. తెలంగాణ భాష ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే గొప్ప భాష అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యా ర్థులు పాల్గొని కాళోజీకి ఘన నివాళులర్పించారు.

## దామోదరని కలిసిన దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట పీపుల్స్ డైరీ సెప్టెంబర్ 9 :** నర్సంపేట నియోజకవర్గంలోని గిర్నిబావి గ్రామం పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, గిర్నిబావిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రైమరీ హెల్త్ సెంటర్ పి హెచ్ సి ఏర్పాటు చేయాలని కోరుతూ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వినతిపత్రం సమర్పించారు.

గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేయడం, అత్యవసర వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం, ప్రజల ఆరోగ్య సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ఈ ప్రతిపాదనను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



ఏన్కూర్, సెప్టెంబర్ 9 (పీపుల్స్ డైరీ): కాళోజి నారాయణరావు112వ.జ యంతిని పురస్కరించుకొని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మూల పోచారం పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నాగరాజు,డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని, వారి భాషను, సంస్కృతిని తన రచనల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత కవి అని పేర్కొన్నారు. "ప్రజల భాషే నా భాష, ప్రజల బాధలే నా కవిత్వం" పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అనే భావంతో ఆయన జీవితాంతం ప్రజల పక్షాన నిలిచారని తెలిపారు. విద్యార్థులకు కాళోజి జీవితం, సాహిత్యం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర గురించి వివరించారు.విద్యార్థులు కాళోజి రచనలు, కవితలు,సూక్తులను ఆలపించి/పఠించి ఆయనకు ఘన నివాళులర్పించారు. తెలం గాణ యాస, భాషను గౌరవించి, భావితరా లకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయులు సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. శోభన్ నాయక్, బి.రవి, ఎం.చంద్రరావు, బి.రవి,పాయం శ్రీనివాస్, బి.సింగ్య, జే.నాగేశ్వరరావు, కే.శ్యామల, బి.శారదాబాయి, డి.ఉషశ్రీ, పాఠశాల విద్యార్థులు,నాలుగో తరగతి ఉద్యోగులు బి.కపుర్య,వీరు,సుజాత, పద్మ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో కాళోజి ఆశయాలను కొనసాగిస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com